తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గద్దం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
సోమవారం
3 ఫిబ్రవరి 2025
సంపుటి : 224
సంచిక : 2
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## ఒక్క మురికివాడను కూల్చం..

- ఢిల్లీ ప్రచారంలో మోడీ హామీ
- కాంగ్రెస్, ఆప్ అవినీతిలో రెండూ ఒకటే
- ప్రజాప్రయోజనాలకే తాము పెద్దపీట వేస్తాం

న్యూఢిల్లీ
ఢిల్లీలో అధికారంలోకి వస్తే ఇక్కడ ఒక్క మురికివాడను కూడా కూల్చమని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ హామీ ఇచ్చారు. తాము ప్రచారం కోసం ప్రకటనలు చేయమని, చేసిన వాగ్దానాలను నిలబెట్టుకునేందుకు బడ్జెట్‌లో -మిగతా 2 లో

## చారిత్రక సర్వే...


# తేలిన లెక్క..!

### తెలంగాణలో బీసీ జనాభా 46.25 శాతం.




- 4న క్యాబినెట్ ముందుకు
- అదేరోజు అసెంబ్లీకి సమర్పణ
- వెనుకబడిన తరగతులకు న్యాయం చేయాలనేదే తమ ఆకాంక్ష
- కులగణన నివేదికపై ప్రత్యేక చర్చ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

రాష్ట్రంలో బీసీలే అధికం



హైదరాబాద్‌తరంగాలు
రాష్ట్రంలో కులగణన లెక్క తేలింది. ప్రణాళిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా రాష్ట్రంలో కులగణన అంశంపై రూపొందించిన నివేదికను మంత్రివర్గ ఉపసంఘానికి అందజేశారు. మంత్రివర్గ ఉప సంఘం సమావేశమై నివేదికపై చర్చించిన అనంతరం మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. వెనుకబడిన తరగతులకు న్యాయం -మిగతా 2 లో



## రాందేవ్ బాబాకు కేరళ కోర్టు షాక్

- నాన్‌బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ
- పతంజలి ఎండి బాలకృష్ణకు కూడా..

న్యూఢిల్లీ
పతంజలి ఆయుర్వేద సంస్థ వ్యవస్థాపకులు, యోగా గురువు రాందేవ్ బాబాకు కేరళలోని జిల్లా కోర్టు షాకిచ్చింది. బాబాతో పాటు, ఆ సంస్థ ఎండి ఆచార్య బాలకృష్ణలకు నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. పతంజలికి చెందిన దివ్య ఫార్మసీ వైద్యవిధానాలపై -మిగతా 2 లో

# కేంద్రంపై యుద్ధమే



- కిషన్‌రెడ్డి, సంజయ్ పదవులకు రాజీనామా చేయాలి
- కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై బీజేపీ వివక్ష
- బడ్జెట్‌ను అడ్డం పెట్టుకుని రాష్ట్రాల సమగ్రతను దెబ్బతీస్తోంది
- పార్టీలకతీతంగా కలిసి రండి
- నేడు దిష్టిబొమ్మల దగ్ధానికి పిలుపు
- కేంద్ర బడ్జెట్‌కు నిరసనగా ధర్నాలో మహేష్‌కుమార్‌గౌడ్ ఆగ్రహం

హైదరాబాద్‌తరంగాలు
కేంద్రంలోని బీజేపీ సర్కారు ప్రవేశ పెట్టిన బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా బీజేపీపై యుద్ధం ప్రకటించారు. రాష్ట్రానికి ఒక పైసా తీసుకురాని కేంద్ర మంత్రులు జి కిషన్‌రెడ్డి, బండి సంజరుకుమార్ తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌ను అడ్డం పెట్టుకుని రాష్ట్రాల సమగ్రతను దెబ్బతీసి, ఆధిపత్యం చెలాయించాలనే కుట్రను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్, ప్రతిపక్ష పాలిత -మిగతా 2 లో



## బీసీ మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలి

- చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు
- బీసీ బంధు కింద రూ.20 లక్షలివ్వాలి : ఎంపీ ఆర్. కృష్ణయ్య, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న
- తమిళనాడులో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అమలు చేయడం లేదు
- తమిళనాడు రాజ్యసభ సభ్యులు విల్సన్

వరంగల్
చట్టసభల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని, బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు -మిగతా 2 లో



## రేపు అసెంబ్లీ ప్రత్యేక సమావేశం

- బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ ఉపకులాల వర్గీకరణపై ఒక్క రోజు చర్చ
- 15 నుంచి బడ్జెట్ సమావేశాలు?
- 17న రాష్ట్ర బడ్జెట్‌కు అవకాశం
- ఒకట్రెండు రోజులు అటు ఇటుగాపంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్?

హైదరాబాద్, తరంగాలు
మంగళవారం శాసనసభ, శాసనమండలి సమావేశం కానున్నాయి. సమావేశాలు మంగళవారం ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతాయని అసెంబ్లీ కార్యదర్శి వీ నర్సింహాచార్యులు ఆదివారం తెలిపారు. ఈ మేరకు అసెంబ్లీ స్పీకర్, మండలి చైర్మన్ ధ్రువీకరించారని -మిగతా 2 లో




## నేటి నుంచి ఎమ్మెల్సీ నామినేషన్లు

- వరంగల్-ఖమ్మం-నల్లగొండ నియోజకవర్గ ఎన్నికల ప్రక్రియ షురూ
- 10 వరకు నల్లగొండలో నామినేషన్ల స్వీకరణ.. 27న ఎన్నికలు
- 12 జిల్లాల్లో 24,905 మంది ఉపాధ్యాయ ఓటర్లు

నల్లగొండ,
వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మె ల్సీ ఎన్నికలకు సంబంధించి సోమవారం నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. వచ్చే నెల 29తో ప్రస్తుత ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పదవీ కాలం పూర్తి కానున్న -మిగతా 2 లో

## చైనా, కెనడా, మెక్సికోలపై అదనపు టారిఫ్‌లు !

-ఉత్తర్వులపై ట్రంప్ సంతకాలు
- తలెత్తిన వాణిజ్య యుద్ధం ?

వాషింగ్టన్ తరంగాలు
అమెరికాకే తమ ప్రాధాన్యత, అమెరికన్ల ప్రయోజనాలే ముఖ్యమంటూ ఎన్నికల ప్రచార సమయం నుండి చెప్పుకుంటూ వచ్చిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అధికారంలోకి వచ్చిన రోజుల వ్యవధిలోనే వరుసగా తాననుకున్న చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగానే మెక్సికో, కెనడా, చైనాల నుండి వచ్చే దిగుమతులపై అదనపు టారిఫ్‌లు



విధించారు. ఈ మేరకు శనివారం ఆయన ఉత్తర్వులపై సంతకాలు చేశారు. ఈ టారిఫ్‌లు మంగళవారం నుండి -మిగతా 2 లో

## 15లోగా పంచాయతీ ఎన్నికల షెడ్యూల్

- కాంగ్రెస్ నాయకులు అప్రమత్తంగా ఉండాలి
- ఖమ్మం పర్యటనలో పొంగులేటి

ఖమ్మం, తరంగాలు
త్వరలో గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులే టి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఖమ్మం జిల్లా వైరా మండలంలోని విప్పలమడకలో -మిగతా 2 లో



తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# చారిత్రక సర్వే... తేలిన లెక్క..!

(మొదటి తరువాయి)

చేయాలనేదే తమ ఆకాంక్ష అని చెప్పారు. రాహుల్‌గాంధీ కోరిక మేరకు రాష్ట్రంలో సామాజక, కులగణన సర్వే చేపట్టామని వివరించారు. మన దేశంలో స్వాతంత్ర్యానికి పూర్వం నుంచి జనగణన జరుగుతున్నదన్నారు. అసలైన పేదలను గుర్తించేందుకు వీలుపడే కులగణన మాత్రం ఇంతవరకు జరగలేదని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, కులగణన చేయాలని అసెంబ్లీ తీర్మానించిందని చెప్పారు. బలహీనవర్గాల అభ్యున్నతికి అవసరమైన వివరాల సేకరణ కోసం కులగణన చేపట్టామని అన్నారు. సామాజిక కులగణన సర్వేలో 1,03,889 మంది ఎన్యుమరేటర్లు పాల్గొన్నారని చెప్పారు. రాష్ట్రంలోని 96.9 శాతం మంది అంటే 3.54 కోట్ల మంది సర్వేలో పాల్గొని తమ వివరాలను తెలియజేశారని మంత్రి తెలిపారు. 3.1 శాతం మంది అంటే 16 లక్షల మంది వివిధ కారణాల వల్ల తమ వివరాలను చెప్పలేదని వివరించారు. రాష్ట్ర మొత్తం జనాభా 3.70 కోట్లని చెప్పారు. ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ, ఉపాధి తదితర అంశాలపై సమగ్ర అధ్యయనం జరిగిందనీ, సర్వేను అడ్డుకోవాలని కొందరు ప్రయత్నించినా అధికారులు విజయవంతంగా పూర్తి చేశారని అభినందించారు. ఈ నెల 4న కులగణన నివేదికను రాష్ట్ర క్యాబినెట్ ముందు పెడతామనీ, అందులో చర్చించిన అనంతరం అదేరోజు అసెంబ్లీలో ప్రవేశపెడతామని చెప్పారు. సమాజంలో విప్లవాత్మక మార్పు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ముందుకు వెళ్తోందని గుర్తు చేశారు. మంత్రివర్గ ఉప సంఘం సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, దామోదర రాజనర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంపై యుద్ధమే

(మొదటి తరువాయి)

రాష్ట్రాలపై బీజేపీ వివక్ష చూపిస్తున్నదని విమర్శించారు. ఆదివారం హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద టీపీసీసీ ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా భారీ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం సాక్షిగా తెలంగాణపై కేంద్రం వైఖరికి నిరసనగా ఆందోళన నిర్వహిస్తున్నామన్నారు. తెలంగాణ సంక్షేమం, అభివృద్ధి రాజకీయాలను పక్కన పెట్టి పార్టీలకు అతీతంగా కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర నిధులిచ్చే వరకు శాంతియుతంగా పోరాటం చేస్తామన్నారు. కేంద్ర మంత్రులకు రాష్ట్రాభివృద్ధి పట్టదా? అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం కోసం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు ఒంటరి పోరాటం చేస్తారని చెప్పారు. తెలుగింటి కోడలు నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ సమగ్రాభివృద్ధికి కాకుండా కేవలం రాజకీయ ప్రయోజనాలకే కేటాయించినట్టుగా ఉందని ఎద్దేవా చేశారు. తెలంగాణతోసహా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై బీజేపీ చూపిస్తున్న వివక్ష, రాజకీయ కక్షకు బడ్జెట్ కేటాయింపులే నిదర్శనమన్నారు. రాష్ట్రం నుంచి ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, ఎనిమిది మంది ఎంపీలు ఉంటే కేంద్రం తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చింది గాడిద గుడ్డేనని ఎద్దేవా చేశారు. 'దేశమంటే మట్టి కాదోరు దేశమంటే మనుషులోరు' తెలుగు గేయం వినిపించి తెలుగువారి ఆకాంక్షలకు, తెలుగునేల అభివృద్ధికి మొండిచేయి చూపించారని విమర్శించారు. బడ్జెట్ కేటాయింపులు ఢిల్లీ, బీహార్ ఎన్నికల కోసమే అన్నట్టుగా ఉన్నాయన్నారు.

**రాజకీయ అవసరాల కోసమే బడ్జెటా?**

రాజకీయ అవసరాల కోసం బీజేపీ కేంద్ర బడ్జెట్‌ను ఉపయోగించుకుంటూ రాష్ట్రాలను విడదీస్తూ జాతి సమగ్రతను పక్కన పెట్టిందని మహేష్‌కుమార్ విమర్శించారు. బడ్జెట్‌లో దేశ సమ్మిళిత వృద్ధిని కేంద్రం కొంచెం కూడా పట్టించుకోలేదన్నారు. బడ్జెట్ కేటాయింపులు తెలంగాణ పట్ల బీజేపీ కపట ప్రేమను చూపిస్తున్నాయన్నారు. అరకొర కేటాయింపులతో వికసిత్ భారత్ ఎలా సాధ్యం? అని ప్రశ్నించారు. దేశ జీడీపీలో 5.1 శాతం వాటా ఉన్న తెలంగాణకు 2.10 శాతమే తిరిగి వస్తున్నదని గుర్తు చేశారు. తెలంగాణ నుంచి జీఎస్టీ, ఇతర పన్నుల రూపంలో సుమారు రూ.లక్ష వేల కోట్లు వసూలు చేస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కనీసం రూ. 40 వేల కోట్లు తిరిగి ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. బడ్జెట్‌లో విభజన చట్టం హామీలకు, మెట్రో రెండో దశకు ఇతర అభివృద్ధి పనులకు కేటాయింపులు శూన్యమన్నారు. సబ్‌కాసాత్, సబ్ కా వికాస్ అని గొప్పలకు పోయే బీజేపీకి దేశంలో ఉన్న 140 కోట్ల ప్రజలు, వారి సమస్యలు కనపడకపోవడం విడ్డూరమన్నారు. 2025–26 బడ్జెట్ కేటాయింపులు చూసి తెలంగాణ ప్రజలు బీజేపీని ఎప్పటికీ క్షమించబోరని చెప్పారు.

**కలిసికట్టుగా పోరాడుతాం**

తెలంగాణ అభ్యున్నతికి రాజకీయాలకతీతంగా ప్రతి తెలంగాణ పౌరుడు ఏకతాటిపైకి రావాల్సిన అవసరముందని మహేష్‌కుమార్ నొక్కి చెప్పారు. కేంద్రం కక్ష పూరిత వైఖరికి నిరసనగా బీఆర్ఎస్, తెలంగాణవాదులు ముందుకు రావాలని కోరారు. తెలంగాణ పట్ల వివక్ష చూపిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా గల్లీ నుంచి పట్టణం వరకు జరిగే నిరసన కార్యక్రమాల్లో ప్రధాన మంత్రి, ఆర్థికమంత్రి, తెలంగాణ కేంద్ర మంత్రుల దిష్టి బొమ్మలను దగ్ధం చేయాలని పిలుపునిచ్చారు. ధర్నాలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, చిన్నారెడ్డి, ఎమ్మెల్యేలు శ్రీ గణేష్, ఈర్లపల్లి శంకర్, నాగరాజు, డీసీసీ అధ్యక్షులు రోహిన్‌రెడ్డి, కార్పొరేషన్ చైర్మెన్లు మెట్టు సాయికుమార్, మల్‌రెడ్డి రాంరెడ్డి, చల్ల నర్సింహారెడ్డి, రియాజ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు సునీతారావు, మీడియా కమిటీ చైర్మెన్ సామ రాంమోహన్‌రెడ్డి తదితరులున్నారు

# నేటి నుంచి ఎమ్మెల్సీ నామినేషన్లు

(మొదటి తరువాయి)

నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం గత నెల 29న షెడ్యూల్ విడుదల చేయగా, నేడు నోటిఫికేషన్ జారీ చేయనుంది. నల్లగొండ కలెక్టరేట్‌లో కలెక్టర్ ఇలా త్రిపాఠి రిటర్నింగ్ అధికారిగా వ్యవహరిస్తూ ఈ నెల 10 వరకు ఉదయం 11 నుంచి మధ్యా హ్నం మూడు గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నా రు. ఉమ్మడి మూడు జిల్లాల పరిధిలోని అభ్యర్థులు నల్లగొండలో నామినేషన్లు వేయనున్నారు. ఈ నెల 11న స్క్రూటినీ, 13న ఉపసంహరణ, అనంతరం 27న పోలింగ్ నిర్వహించి, మార్చి 3న ఫలితాలను లెక్కించనున్నారు. దీనికి సంబంధించి ఎన్నికల యంత్రాంగం జిల్లాలో 200 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయగా, ఆయా పోలింగ్ కేంద్రాల్లో 24,905 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కు ను వినియోగించుకోనున్నారు. నల్లగొండలోనే ఓట్ల లెక్కింపు.. నల్లగొండ ఆర్జాలబావిలోని గిడ్డంగుల సంస్థ గోదాము లో కౌంటింగ్‌కు ఏర్పా ట్లు చేస్తున్నారు. ఉ మ్మడి వరంగల్ %-% ఖమ్మం-నల్లగొండ జిల్లాల్లో మొత్తం 12 జిల్లాలుండగా నల్లగొండ కలెక్టర్ ఆర్వోగా, ఇతర జిల్లాల కలెక్టర్లు ఏఆర్వోలుగా వ్యవహరించనున్నారు. మొత్తం 24,905 మంది ఉపాధ్యాయులుండగా, నల్లగొండలో 4,48 3, సూర్యాపేటలో 2,637, యాదాద్రిలో 921, సిద్దిపేటలో 163, జనగామలో 921, హనుమకొండలో 5,098, వరంగల్‌లో 2,225, మహబూబాబాద్‌లో 1,618, భూపాలపల్లి లో 323, ములుగులో 612, భద్రాద్రిలో 1,949, ఖమ్మంలో 3,955 మంది ఉన్నారు.

# రేపు అసెంబ్లీ ప్రత్యేక సమావేశం

(మొదటి తరువాయి)

ఆయన పేర్కొన్నారు.ఈ మేరకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ప్రత్యేకంగా లేఖలు పంపినట్టు తెలిపారు. బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ ఉపకులాల వర్గీకరణ తదితర అంశాలపై నిర్వహించనున్న ఈ ప్రత్యేక సమావేశాలను ఒక్కరోజులోనే ముగించనున్నారు.

**7న రాష్ట్ర బడ్జెట్?**

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలను ఈ నెల 15 నుంచి నిర్వహించే అవకాశం ఉన్నట్టు తెలిసింది. బడ్జెట్ సమావేశాల తొలిరోజున గవర్నర్ ప్రసంగం ఏర్పాటు చేయనున్నట్టు సమాచారం. అనంతరం 17న రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశం ఉన్నట్టు తెలిసింది. అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం ఒకట్రెండు రోజులపాటు సమావేశాలు నిర్వహించి, సభను వాయిదా వేస్తారని, పద్దులపై చర్చ, ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ వంటివాటిని మార్చి రెండో వారంలో చేపడతారని తెలిసింది. బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత, ద్రవ్య వినిమయ బిల్లును ఆమోదించే మధ్యకాలంలోనే రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలను నిర్వహిస్తుందని చెప్తున్నారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కూడా ఇదే నెలలో పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ నెల 15లోగా పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉన్నదని తెలిపారు. ఈ నేపథ్యంలో బడ్జెట్‌కు ఒక రోజు ముందుగాని, వెనుక గాని పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నదని భావిస్తున్నారు.

# చైనా, కెనడా, మెక్సికోలపై అదనపు టారిఫ్‌లు !

(మొదటి తరువాయి)

అమల్లోకి రానున్నాయి. అమెరికన్లను రక్షించేందుకు ఈ టారిఫ్‌లు తప్పవని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. ఫెంటనిల్ అక్రమ తయారీ, ఎగుమతులపై మరిన్ని చర్యలు తీసుకోవాలని చైనాను కోరారు. అలాగే అమెరికాలోకి అక్రమంగా ప్రవేశించే వారి సంఖ్యను కెనడా, మెక్సికోలు తగ్గించాలని ట్రంప్ పేర్కొన్నారు. చైనా నుండి వచ్చే దిగుమతులన్నింటిపై 10శాతం, అలాగే చైనా మెక్సికో, కెనడాల నుండి వచ్చే దిగుమతులపై 25శాతం సుంకాలు విధించడానికి గానూ ఆర్థిక అత్యవసర పరిస్థితిని ట్రంప్ ప్రకటించారు. కెనడా నుండి చమురు, ఖనిజ వాయువు, విద్యుత్‌లను దిగుమతి చేసుకుంటారు. వాటిపై పది శాతం చొప్పున పన్ను విధించనున్నారు. ఇతర దేశాలు తీసుకునే ప్రతీకార చర్యలకు వ్యతిరేకంగా అమెరికా వసూలు చేసే రేట్లను పెంచే యంత్రాంగం కూడా ట్రంప్ ఉత్వర్వుల్లో వుంది. దీంతో మరింత తీవ్రమైన ఆర్థిక అంతరాయం తలెత్తే పరిస్థితులపై ఆందోళనలు వ్యక్తమవుతున్నారు.

ఈ చర్యలతో సుదీర్ఘంగా మిత్రపక్షాలుగా వున్న దేశాలతో వాణిజ్య యుద్ధానికి పురి గొల్పినట్లైంది. అలాగే ఎన్నికల సమయంలో ట్రంప్ హామీ ఇచ్చిన మేరకు నిత్యావసరాల ధరలు, గ్యాసోలిన్, ఇళ్ల నిర్మాణం, ఆటోలు, ఇతర వస్తువుల ధరలు తగ్గుతాయని ప్రజలు ఆశపడ్డారు. కానీ ట్రంప్ తాజా చర్యలతో వారి ఆశలపై నీళు చల్లినట్లైంది. ఈ టారిఫ్‌లు ఇలాగే కొనసాగితే ద్రవ్యోల్బణం పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆర్థిక వృద్ధికి అంతరాయం కలుగుతుందని, పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారే అవకాశముందని భయపడుతున్నారు. కాగా ఈ చర్యల వల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థకు జరిగే నష్టంపై యేలే లోని బడ్జెట్ ల్యాబ్ విశ్లేషణ జరిపింది. సగటు అమెరికన్ కుటుంబం ఈ పన్నుల వల్ల తన ఆదాయంలో 1170డాలర్ల మేరకు నష్టపోతుందని పేర్కొంది. వృద్ధిరేటు మందగిస్తుందని, ద్రవ్యోల్బణ పరిస్థితులు మరింత పెచ్చరిల్లుతాయని, ఇతర దేశాలు తీసుకునే ప్రతీకార చర్యలతో పరిస్థితి మరింత దిగజారు తుందని పేర్కొంది. డెమోక్రాట్లు కూడా తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేశారు. ట్రంప్ తీసుకున్న చర్యల ఫలితమే రాబోయే పరిస్థితులని హెచ్చరించారు.

# ఒక్క మురికివాడను కూల్చం..

(మొదటి తరువాయి)

వెసులుబాట్లు కల్పిస్తామని ఢిల్లీలోని ఆర్కే పురంలో ఆదివారంనాడు జరిగిన ర్యాలీలో మోడీ పేర్కొన్నారు. అలాగే ప్రస్తుతం ఢిల్లీలో అమలులో ఉన్న ప్రజాసంక్షేమ పథకాలన్నింటికీ తాము కొనసాగిస్తామని ఢిల్లీ ప్రజలకు మోడీ భరోసా ఇచ్చారు. ప్రజాప్రయోజనాలకే తాము పెద్దపీట వేస్తామని, ప్రజలకు ప్రయోజనం చేకూర్చే ఏ పథకాన్ని కూడా అధికారంలోకి వచ్చిన తర్వాత ఆపేసే ప్రసక్తి ఉండదని చెప్పారు. పూర్వాంచల్, బిహారీ కమ్యూనిటీల నుంచి తనకు పెద్ద సంఖ్యలో మెసేజ్‌లు వచ్చినట్టు చెప్పారు. "వారి మనోభావాలను నేను అర్థం చేసుకోగలను. నేను కూడా పూర్వాంచల్ ఎంపీనే. కోవిడ్ సమయంలో వారి పట్ల కొన్ని పార్టీలు అనుచితంగా వ్యవహరించాయి. ఢిల్లీలోని బలవంతంగా పంపేశారు. కానీ బీజేపీ ప్రభుత్వం పూర్వాంచల్, బీహార్ ప్రజలకు ఎప్పుడూ బాసటగా ఉంటుంది" అని అన్నారు. కేంద్రంలో బిజెపి మూడోసారి దేశానికి తాను సేవలందిస్తున్నానంటే దేశంలోని మహిళల ఆశీర్వాదమే కారణమని అన్నారు. మోడీ ఇచ్చే ప్రతి హామీలోనూ మహిళలకు కీలక భూమిక ఉంటుందని స్పష్టంచేశారు. కాంగ్రెస్, ఆప్ పార్టీల అవినీతిపై మోడీ విమర్శలు గుప్పించారు. అవినీతిలో రెండూ ఒకటేనని విమర్శించారు. ప్రజలు సంపాదించుకునే దానిపై మాజీ ప్రధానులు జహహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ భారీగా పన్నులు వడ్డించే వారని, కానీ తమ ప్రభుత్వం పన్నుభారాన్ని సులభతరం చేసిందని వివరించారు. ఢిల్లీని ఆప్ ప్రభుత్వం నుంచి విముక్తి చెప్పాలని కార్యకర్తలందరినీ కోరుతున్నానని మోడీ తెలిపారు.

# బీసీ మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలి

(మొదటి తరువాయి)

ఆర్. కృష్ణయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రొఫెసర్ జయశంకర్ ప్రాంగణంలో బీసీ జాక్ జిల్లా అధ్యక్షులు సుందర్ రాజ్ యాదవ్ అధ్యక్షతన 'బీసీల రాజకీయ యుద్ధభేరి' బహిరంగ సభను నిర్వహించారు. ఈ సభలో కృష్ణయ్య మాట్లాడుతూ.. బీసీలు ఉద్యమ పంథా మార్చాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. జాట్‌లు చేసిన ఉద్యమంతో వారికి రిజర్వేషన్లు దక్కాయన్నారు. అగ్ర కులాల లెక్కలు లేకున్నా రిజర్వేషన్లు పెట్టి వారికి అమలు చేస్తుంటే కోర్టులు జోక్యం చేసుకోవడం లేదని తెలిపారు. బీసీలకు రిజర్వేషన్లు అమలు చేస్తుంటే నిలిపివేస్తున్నాయన్నారు. రాజ్యాంగాన్ని మార్చైనా బీసీలకు రిజర్వేషన్లను పెంచాలని, లేదంటే సుప్రీంకోర్టు తన నిర్ణయాన్నైనా మార్చుకోవాలని కోరారు. ఐక్యంగా తెగించి పోరాడితే బీసీలకు రిజర్వేషన్లు పెరుగుతాయన్నారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లను పెంచకపోతే రాష్ట్రం రణరంగమవుతుందని హెచ్చరించారు. ఒకవైపు ఉద్యమం చేస్తూనే మరోవైపు పిల్లల్ని బాగా చదివించాలన్నారు. 75 ఏండ్లలో బీసీ ముఖ్యమంత్రి ఒక్కరూ కాలేదన్నారు. తమిళనాడులో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అమలు చేయడం లేదు : రాజ్యసభ సభ్యులు విల్సన్ తమిళనాడులో 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌ను అమలు చేయడం లేదని రాజ్యసభ సభ్యులు విల్సన్ తెలిపారు. దేశంలో తమిళనాడులో మాత్రమే 69 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తున్నామని తెలిపారు. 50 శాతం బీసీలకు, 18 శాతం ఎస్సీలకు, 1 శాతం ఎస్టీలకు రిజర్వేషన్లను అమలు చేస్తున్నామన్నారు. జనాభా దామాషా పద్ధతిలో రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2, 3 శాతం జనాభా లేని కులాలకు 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. మనం మేల్కొవాలని, సమయం ఆసన్నమైందని, మీరంతా ఢిల్లీకి వచ్చి కేంద్రానికి హెచ్చరిక చేయాలని తెలిపారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ.. రాష్ట్రంలో అమలవుతున్న 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పట్టభద్రులు, టీచర్ల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులకే ఓటు వేయాలని పిలుపునిచ్చారు. కులగణనలో బీసీల లెక్క తేలినందున రాజ్యాధికారం కోసం బీసీలు ఐక్యంగా పోరాటం చేయాలన్నారు. ఈ సభలో బీసీ మండల్ మనుమడు ప్రొఫెసర్ సూరజ్ మండల్, బీసీ మేధావుల ఫోరం కన్వీనర్, పూర్వ ఐఏఎస్ అధికారి టి. చిరంజీవులు, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, జమాతే ఇస్లామి తెలంగాణ అధ్యక్షులు ఎంకేఎం జాఫర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు క్రిష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాందేవ్ బాబాకు కేరళ కోర్టు షాక్

(మొదటి తరువాయి)

ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రకటనలు, తప్పుడు ప్రచారాల నేపథ్యంలో కేరళ డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ కేసు నమోదు చేశారు. దీనిపై పాలక్కాడ్ జిల్లా కోర్టు విచారణ నిర్వహిస్తోంది. ఈ నెల 1న విచారణకు హాజరు కావాలని న్యాయస్థానం ఆదేశించగా వారిద్దరూ హాజరు కాలేదు. దీంతో బాబా రాందేవ్, బాలకృష్ణలపై కోర్టు తాజాగా అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. ఈ నెల 15న తిరిగి విచారణ చేపట్టనున్నట్టు వివరించింది. విచారణకు హాజరు కోసం ఇద్దరిపై అరెస్టు వారెంట్ జారీ చేసింది. ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా వాణిజ్య ప్రకటనల నేపథ్యంలో ఇప్పటికే పతంజలికి చెందిన 10 దివ్య ఫార్మసీ ఉత్పత్తుల తయారీ లైసెన్స్ రద్దయిన విషయం తెలిసిందే. ఆయుర్వేద ఉత్పత్తులతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారంటూ రాందేవ్ బాబాపై దేశంలోని పలు వైద్య సంఘాలు ఇప్పటికే ఆగ్రహాన్ని వ్యక్తం చేసిన విషయం విదితమే. తాజాగా కోర్టు తీర్పుతో మార్కెట్‌లోనూ పతంజలి విశ్వసనీయత దెబ్బతిని నష్టపోయే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

# 15లోగా పంచాయతీ ఎన్నికల షెడ్యూల్

(మొదటి తరువాయి)

ఆయన తనను కలిసిన నేతల తో మాట్లాడారు. ఈ నెల 15లోగా ఎ న్నికల నోటిఫికేషన్ రానున్నదని తెలిపారు.ఇందుకు కార్యకర్తలు, నాయకు లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలపై ఇప్పటివరకు జోరుగా సాగుతున్న ఊహాగానాలకు మంత్రి వ్యాఖ్యలు ఊతమిచ్చినట్లయింది. 10లోగా నోటిఫికేషన్ ఇచ్చి 15న షెడ్యూల్ ప్రకటిస్తారనే ప్రచారం జరుగుతున్నది. పంచాయతీ ఎన్నికలు మార్చి మొదటి వారంలో జరిగే అవకాశం ఉన్నదని భావిస్తున్నారు.

# బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతిఒక్కరు కృషి చేయాలి




-కేయూ పాలక మండలి సభ్యురాలు డాక్టర్ అనితా రెడ్డి

**హనుమకొండ,02ఫిబ్రవరి,తరంగాలు:** బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతిఒక్కరు కృషి చేయాలని కేయూ పాలక మండలి సభ్యురాలు డాక్టర్ అనితా రెడ్డి కోరారు.అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్,కాకతీయ విశ్వ విద్యాలయం పాలకమండలి సభ్యురాలు డాక్టర్ అనితా రెడ్డి హన్మకొండలోని బాలసదనం బాలికలకు బాల్యవివాహాల వల్ల కలిగే ఇబ్బందుల పట్ల అవగాహన కల్పించారు.అనంతరం పిల్లలకు నోట్ బుక్స్ స్టేషనరీ,పండ్లు,స్నాక్స్ అందించారు,ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ బాల్యవివాహాలు బాలికల భవిష్యత్తును దెబ్బ తీస్తాయని,వారికి ఆర్థిక,ఆరోగ్య,విద్యా సమస్యలను తెస్తాయని అందుకే ప్రతి గ్రామం నుండి నగరం వరకు బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టే బాధ్యత మనందరిదని సూచించారు.బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి స్వచ్ఛంద సంస్థ,సామాజిక కార్యకర్తలు,మహిళలు,యువత,గ్రామ పెద్దలు కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు.బాల్యవివాహాలపై అవగాహన పెంపొందించి,ఈ ఘోరాన్ని సమూలంగా తొలగిద్దామని,ముఖ్యంగా ఫంక్షన్ హాల్ నిర్వహకులు పెండ్లి వేడుకలకు ఇచ్చినప్పుడు వరుడు,వధువు బర్త్ సర్టిఫికేట్ తీసికొని నిర్ధారించిన తర్వాత హాల్ ఇవ్వాలని అలాగే పూజారులు,వివిధ మత పెద్దలు సైతం పెండ్లి చేసేటప్పుడు ఇదే విధంగా వయస్సు ధృవీకరించుకోవాలని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు. బాల్యవివాహాలు చేయడం, ప్రోత్సహించడం చట్ట రీత్యా నేరమని బాలల హక్కులను కాపాడుతూ వారికి అందమైన భవిష్యత్తునందించాలని కోరారు.బాలలకు బాల్యం ఎంతో ముఖ్యమైనదని బాల్యదశలో జీవితానికి సరైన మెట్లు ఎంచుకొని సక్రమ మార్గాల్లో నడిచేందుకు భవిష్యత్తులో ఇంటా, బయట గెలిచేందుకు ఉపయోగపడుతుందన్నారు. బాల్య వివాహాలు చేసుకుంటే పసి వయస్సులోనే జీవితం పాడవుతుందని అన్నారు.ఎవరినో ఆదర్శంగా తీసుకునే కన్నా తమని తాము ఆదర్శంగా తీసుకొని తమ భవిష్యత్తు దిద్దుకోవాలని తమకు తామే రోల్ మోడల్ గా ఉండి భవిష్యత్తును చక్కదిద్దుకొని మంచి పౌరులుగా ఎదగాలని బాల్యాన్ని బుగ్గి పాలు చేసుకోకుండా సరైన ప్రణాళికలు రూపొందించుకొని చక్కటి జీవితాన్ని పొందాలని సూచించారు. బాల్యాన్ని బుగ్గి పాలు కాకుండా చక్కటి చదువు కలిగి మంచి భవిష్యత్తు పొందాలన్నారు. సమిష్టి కృషితో బాల్యవివాహాల వ్యవస్థను నిర్మూలించవచ్చని అన్నారు.

# దప్పులు పంపిణీ చేసిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు





**జఫర్గడ్ ప్రతినిధి, ఫిబ్రవరి 2(తరంగాలు):** మండల కేంద్రంలో శాసనసభ్యులు కడియం శ్రీహరి ఆదేశాల మేరకు స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య ఆర్థిక సహకారంతో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి దప్పుకళాకారులకు దప్పులు, పంపిణీ చేసిన స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఈనెల 07 న హైదరాబాద్ లో నిర్వహిస్తున్న వెయ్యి గొంతులు లక్ష దప్పులు ప్రదర్శన విజయవంతం చేయడం కోసం ఆదివారం మండల కేంద్రం సెంటర్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు పెద్ద ఎత్తున ఎమ్మార్పీఎస్ నాయకులు ఇతర పార్టీ నాయకులు బయలుదేరి వెళ్లారు ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలి ఎస్సీ ఎ.బి.సి.డి వర్గీకరణకు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు , నాయకులు మరియు కార్యకర్తలు ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు -

# గౌడ జన హక్కుల పోరాట సమితి క్యాలెండర్ ఆవిష్కరణ



**జఫర్గడ్ ప్రతినిధి , ఫిబ్రవరి 2(తరంగాలు):** మండల కేంద్రంలో ఆదివారం గౌడ జన హక్కుల క్యాలెండర్ ను రాష్ట్ర కా సహాయ కార్యదర్శి పట్టపురి సదయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి పట్టాపురి సదయ్య గౌడ్ మాట్లాడుతూ తాడిచెట్టు పై నుండి పడి మరణించిన గీతా కార్మికులకు నష్ట పరిహారం ఐదు లక్షల నుండి పది లక్షలకు పెంచాలని, అదేవిధంగా గాయపడిన వారికి ఇస్తున్న రెండు లక్షల ఆర్థిక సహాయాన్ని నాలుగు లక్షల పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. తాటి చెట్టు ఎక్కే ప్రతి గౌడ్ కి 18 సంవత్సరాలు నిండగా ఐడి కార్డులు ఇవ్వాలని ప్రతి జిల్లా కేంద్రం లో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం పెట్టాలని తాటి చెట్టు ఎక్కే ప్రతి ఒక్కరికి సేఫ్టీమోకుల కిట్టు ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జఫర్గడ్ గ్రామ అధ్యక్షులు మెరుగు నర్సింగం, నాయకులు దుద్దుల కొమురెల్లి, వడ్లకొండ సమ్మయ్య, బుడిగే రమేష్, లక్ష్మీనారాయణ మెరుగు సమ్మయ్య, మెరుగు ఎల్ల గౌడ్, పట్టపురి దాసు, కృష్ణ, బుడిగే సురేష్, మెరుగు రాజు, బాలయ్య, స్వామి, కె. కుమారస్వామి, అనిల్, దుద్దుల చంద్రమౌళి రాములు,వి స్వామి తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రంపై చిన్నచూపు తగదు

-తెలంగాణ ప్రదేశ్ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చింతల నిర్మలా రెడ్డి



**హైదరాబాద్, 02ఫిబ్రవరి,తరంగాలు:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు తగిన నిధులు కేటాయించడంలో బీజేపీ ప్రభుత్వ చిన్నచూపు తగదని తెలంగాణ ప్రదేశ్ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చింతల నిర్మలా రెడ్డి మండిపడ్డారు. ఆదివారం హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ ప్రదేశ్ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చింతల నిర్మలా రెడ్డి మాట్లాడుతూ శుక్రవారం ప్రారంభమైన లోక్ సభ బడ్జెట్ సమావేశాల్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సామాజిక,ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టారని ఈ సందర్భంగా తెలంగాణ తన సొంత ఆర్థిక వనరులను సమకూర్చుకోవడంలో దేశంలోనే అగ్రస్థానంలో ఉందని ప్రశంసించారు. అయితే కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మాత్రం రాష్ట్రానికి తగిన నిధులను కేటాయించకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం మహిళా పారిశ్రామిక వేత్తలకు ఒక హబ్‌గా మారుతోందని కేంద్ర మంత్రి పేర్కొన్నా, మహిళా సాధికారతను ప్రోత్సహించే విధంగా కేంద్రం నుంచి సహకారం లేకపోవడం విచారకరమని అన్నారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మెట్రో విస్తరణ, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీలు, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ వంటి కీలక అభివృద్ధి ప్రాజెక్టులకు బడ్జెట్‌లో కనీస సహాయాన్ని కూడా ప్రకటించకపోవడం తెలంగాణ ప్రజలకు అన్యాయం చేయడమేనని అన్నారు.దేశ అభివృద్ధి అంటే అన్ని రాష్ట్రాలు ప్రగతి పథంలో సాగాల్సిందే,కానీ మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆ సూత్రాన్ని పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు.

# రామకోటి రామరాజు రామభక్తికి ఘన సన్మానం

-సన్మానించిన లయన్స్ క్లబ్ రీజీయన్ చైర్మన్ గోలి సంతోష్




**ఫిబ్రవరి 2(తరంగాలు):** లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ రీజియన్ చైర్మన్ గోలి సంతోష్ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో గత కొన్ని సంవత్సరాల నుండి విశేష సేవలు అందిస్తున్న వారిని ఆదివారం నాడు ఘనంగా సన్మానించారు. అందులో భాగంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజును ఘనంగా సన్మానించారు చైర్మన్ గోలి సంతోష్ . అనంతరం ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక రంగంలో గత కొన్ని సంవత్సరాలనుండి నిర్విరామంగా చేస్తున్న శ్రీరాముని సేవ అద్భుతం అని కొనియాడారు.చేస్తున్న సేవను గుర్తించి మమ్మల్ని ఇలా సభావేదిక పై పిలిచి సన్మానం చేయడం గోలి సంతోష్ గొప్పతనానికి ఋణపడి ఉంటానని రామకోటి రామరాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్లేశం గౌడ్, పరమేశ్వర్ చారి, ఎల్లం రాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం అధ్యక్షులు అక్బర్ కు మాతృవియోగం



-పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**వర్దన్నపేట,02ఫిబ్రవరి, తరంగాలు :** కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం వర్దన్నపేట మండల అధ్యక్షులు మహ్మద్ అక్బర్ కు మాతృవియోగం జరిగింది.వర్దన్నపేట మండలంలోని కట్ర్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం మండల అధ్యక్షులు మహ్మద్ అక్బర్ మాతృమూర్తి మహ్మద్ మహబూబీ (75) ఆదివారం అనారోగ్యం కారణంగా మృతి చెందారు.విషయం తెలిసిన వెంటనే వర్దన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,మైనారిటీ విభాగం రాష్ట్ర నాయకులు మహ్మద్ చోటు మృతురాలి స్వగృహానికి చేరుకొని భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి,సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బండారి సతీష్,నాయకులు నాంపల్లి రవీందర్,గజ్జెల సదయ్య,యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కుల్ల యాకాంతం,మహిళా నాయకురాలు తీగల సునీత,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర సురేందర్,సంజీవ,రషీద్,తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ లో తెలుగు రాష్ట్రాలకు అన్యాయం - రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ



**పర్వతగిరి (ఫిబ్రవరి 2), తరంగాలు:** పార్లమెంట్ లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్లకు అనుకూలంగా ఉందని రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ విమర్శించారు. అంబానీ, అదాని తయారుచేసిన బడ్జెట్ ను ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో ఆర్థిక మంత్రి చదివినట్టు ఉందని తీవస్థాయిలో వ్యాఖ్యనించారు. గత బడ్జెట్ తో పోలిస్తే ఈసారి ఐదు శాతం నిధులు పెరిగాయని, ఆ స్థాయిలో సామాజిక న్యాయం గ్రామీణ అభివృద్ధి, ఉపాధి హామీకి నిధులు కేటాయించలేదని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాలలో వలసలను నివారించడంలో ఉపాధి హామీ చట్టం ని మరింత బలోపేతం చేయడానికి రూ. 2.5 లక్షల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తుంటే మోడీ సర్కార్ మాత్రం రూ. 86 వేల కోట్లకే పరిమితం చేయడం,రైతులు, వ్యవసాయ కార్మికులు, పట్టణ ప్రాంతంలోని అసంఘటిత కార్మికులు,దళితులు, గిరిజనులు, మైనారిటీలు, ఓబీసీలు, మహిళలను బడ్జెట్ విస్మరించిందని అన్నారు. ఆహార భద్రత చట్టానికి గతంలో 2.70 లక్షల కోట్లు కేటాయిస్తే ప్రస్తుతం రూ. 2.04 లక్షల కోట్లకు కుదించడం దుర్మార్గమన్నారు. విద్య, వైద్య రంగాలను విస్మరించిన మోడీ బడ్జెట్ పేపర్ల మీద బాగా చూపించి గ్రామీణ ప్రాంతాలకు, సంక్షేమ రంగాలకు,సామాన్య ప్రజానీకానికి సంబంధించిన నిధులలో కేంద్రం కోత పెడుతుందని విమర్శించారు.

## గ్రామయాదవ సంఘం నూతన అధ్యక్షులు గా మంద రాజయ్య



**జఫర్గడ్ ప్రతినిధి, ఫిబ్రవరి 2,(తరంగంగాలు):** తిమ్మపేట గ్రామ యాదవ సంగం అధ్యక్షులు గా మంద రాజయ్యను కమిటీ సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులు గా అబ్బురబోయిన పాపయ్య , ప్రధాన కార్యదర్శి గా మార్క కుమార స్వామి, కార్యదర్శులుగా మంద రాజు నూకల మధు,కోశాధికారిగా భాషబోయిన కొమురయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది

## కీ॥శే॥ భూక్యా లక్ష్మీ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే దంపతులు





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 02 (తరంగాలు)** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం కాకుల బోడు తండ (నేరడ)లో గ్రామ పంచాయతీ మహబూబాబాద్ మాజీ సర్పంచ్ భూక్యా నెహ్రూ నాయక్ తల్లి కీ॥శే॥ భూక్యా లక్ష్మీ నిన్న రాత్రి మరణించడంతో విషయం తెలుసుకున్న మహబూబాబాద్ ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్ దంపతులు వారి నివాసానికి వెళ్ళి కీ॥శే॥ భూక్యా లక్ష్మీ గారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.కీ॥శే॥ భూక్యా లక్ష్మీ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు..కార్యక్రమంలో జిల్లా నాయకులు దేవరం ప్రకాష్ రెడ్డి,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్,కురవి ఆలయ కమిటి చైర్మన్ రవీందర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు శంతన్ రామరాజు, యూత్ నాయకులు పవన్ నాయక్, తండా వాసులు, జిల్లా నాయకులు, పట్టణ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా "హైదరాబాద్ స్కూల్ ఆఫ్ సక్సెస్" వార్షికోత్సవ వేడుకలు...

**కుత్బుల్లాపూర్ ,(తరంగాలు)** గాజులరామారం 125 డివిజన్ విన్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన "హైదరాబాద్ స్కూల్ ఆఫ్ సక్సెస్" వార్షికోత్సవ వేడుకలకు హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ...విద్యార్థుల భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని, పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించినపుడే వారు ఉన్నత ఫలితాలు సాధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కార్పొరేటర్ రావుల శేషగిరి, పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, నాయకులు చెట్ల వెంకటేష్, ఆసిఫ్, ప్రసాద్, హైదరాబాద్ స్కూల్ ఆఫ్ సక్సెస్ కరస్పాండెంట్ నవాబ్ భాయ్, ప్రిన్సిపాల్ ఫాతిమా, అకాడమిక్ డైరెక్టర్ నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

# యువత అన్ని రంగాల్లో వికాసం సాధించాలి





### -నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి

**వర్ధన్నపేట,02ఫిబ్రవరి,తరంగాలు:** యువత అన్ని రంగాల్లో వికాసం సాధించినప్పుడే సంపూర్ణంగా వ్యక్తిత్వ వికాసం సాధించినట్టని బిఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి అన్నారు. ఆదివారం అంబేద్కర్ నగర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వర్ధన్నపేట రెడ్డిపాలెంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ కు బిఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి హాజరై క్రీడోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాసంలో మూడు ప్రధానమైన అంశాలుంటాయని,మనోవికాసం, శారీరక వికాసం,ఆధ్యాత్మిక వికాసం అని తెలిపారు. నాడు స్వామి వివేకానంద ఇనుప కండరాలు,ఉక్కు నరాలు,వజ్ర సంకల్పం ఉన్న 100 మంది యువత చాలు దేశ భవిష్యత్తును మార్చటానికి అన్నారని అంతటి గొప్పది యువశక్తి అని తెలిపారు.ప్రస్తుత టెక్నాలజీ యుగంలో యువత ఆన్లైన్ గేమ్ లకు, సెల్ ఫోన్ లకు,సోషల్ మీడియాలకు అలవాటు పడి శారీరక క్రీడలు ఆడటం మర్చిపోతున్నారని ఇది దేశానికి అత్యంత ప్రమాదకరమని సూచించారు. క్రీడా మైదానంలో యువత సంఖ్య తగ్గినప్పుడు దేశం నిస్సత్తువలోకి నెట్టబడుతున్నట్టు సంకేతమని తెలిపారు.అత్యంత ఎక్కువ యువశక్తి గల యువ సంపన్నమైనది మన దేశం.కాబట్టి,యువత ఆరోగ్యంగా శారీరకంగా దృఢంగా మానసికోల్లాసంగా ఉన్నప్పుడే దేశం సర్వతోన్ముఖాభివృద్ధి చెందినట్టని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తూల్ల కుమారస్వామి,మాజీ ఐనవోలు దేవస్థాన చైర్మన్ సిలివేరు కుమారస్వామి,పట్టణ ప్రధాన కార్యదర్శి కొండేటి శ్రీనివాస్,మండల యూత్ అధ్యక్షుడు పొనుగోటీ చందర్ రావు,మరుపట్ల వేణు,అంబేద్కర్ నగర్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు తూల్ల శివ,ఐత ఎల్లయ్య,తోటకూరి శ్రీధర్,తిరుపతి సురేష్,ఆరెల్లి నాగార్జున,జనగం సృజన్,బంక సుధీర్,తాటికాయల అనిల్,గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ లు,బరిగల డానియల్, మునిగాల రాములు,తాటికాయల నాగరాజు, చీటూరి శ్యాంబాబు,వెంకటేష్,అనపర్తి శ్యాంబాబు, గువ్వ రాజేష్,పురుషోత్తం,దోమల నవీన్,భాస్కర్, సుమన్ గౌడ్,శివ,శివరాత్రి గణేష్,చింత మనోహర్, మారపల్లి అభిషేక్,అరూరి నరేందర్,దాసరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడలపై ఆసక్తిని చూపాలి







### -క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్ పంపిణీ
### -పీఏసీఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా

**వర్ధన్నపేట,02ఫిబ్రవరి, తరంగాలు :** యువత క్రీడలపై ఆసక్తిని కనబరిచి జిల్లా,రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించాలని వర్ధన్నపేట పీఏసీఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా అన్నారు.ఆదివారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో క్రీడాకారులకు పీఏసీఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా క్రికెట్ కిట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు దేహదారుడ్యం,మానసిక ఉల్లాసంతోపాటు స్నేహ భావాన్ని పెంపొందించడానికి దోహదపడుతాయని తెలిపారు.యువత చదువుతో పాటు క్రీడా రంగంలో రాణించి గ్రామానికి, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకువచ్చేలా క్రీడల్లో పాల్గొని రాణించాలని సూచించారు. విద్యార్థులు, యువత క్రీడలపై ఆసక్తి పెంచుకొని తమకు ఇష్టమైన క్రీడలో ప్రతిభను చాటాలని, యువత క్రీడా రంగంలో రాణించేందుకు గాను తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన జంటను ఆశీర్వదించిన పలువురు

**జఫర్గడ్ ప్రతినిధి, ఫిబ్రవరి 2,(తరంగాలు ):** మండలం లోని ముగ్దుంతండా మాజీ సర్పంచ్ బానోత్ లక్ష్మి స్వామినాయక్ దంపతుల కూతురు సింధూర వివాహం వారి స్వగృహంలో కేతావత్ కుమార్ తో జరుగుగా అట్టి శుభకార్యానికి హాజరయి నూతన జంటను ఆశీర్వదించిన జఫర్గడ్ ప్యాక్స్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు గారు, స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుజ్జరి రాజు-స్వరూప దంపతులు, మాజీ ఎంపీపీ రడపాక సుదర్శన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇల్లందుల శ్రీనివాస్, శంకర్, దేవా కుమార్, తదితరులు పాల్గొన్నారు.



తరంగాలు జాతీయ దిన పత్రిక RNI. TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

# సమాజ సేవలో నేను సైతం అంటున్న మహిళలు




## -గాంధీ మార్గంలో నేను సైతం అంటూ పిలుపునిచ్చిన ప్రముఖ సామాజికవేత్త పీవీపీ అంజనీ కుమారి

**హైదరాబాద్,02ఫిబ్రవరి,తరంగాలు:** నేటి సమాజంలో ముందంజలో సమాజ సాహిత్య కళా రంగంలో స్త్రీలు ముందంజలో ఉంటున్నారు,ఇది నేటి సమాజానికి శుభ పరిమాణమని ప్రముఖ సామాజికవేత్త పీవీపీ అంజనీ కుమారి అన్నారు.హైదరాబాద్ త్యాగరాజ గాన సభ మారుతి హాల్ లో జరిగిన సభలో అనేక రంగాల్లో కృషి చేసిన వారికి,అతిథులకు అవార్డ్స్ తో ఘనంగా సత్కారం చేశారు.ఈ సందర్భంగా అంజనీ కుమారి మాట్లాడుతూ మన ప్రగతి మహిళా సామాజిక సాహిత్య సాంస్కృతిక సంస్థ అధినేత్రి సుధా కృష్ణంరాజు ఒకరని తెలిపారు.ఆర్థికంగా అనేక సమస్యలు ఎదుర్కొంటూ అటు కుటుంబంలో ఇటు సమాజ సేవలో తన వంతు కృషి చేస్తూనే అలుపెరగని బాటసారిగా తన ప్రయాణం కొనసాగిస్తున్నారని తెలిపారు.అలాగే బంజారా సాంస్కృతి సాహిత్యంలో వెలిసిన ఆణిముత్యం కళాశ్రీ బిక్షు నాయక్ ఎయిర్ లైన్స్ లో ఉద్యోగాన్ని వదిలివేసి,తెలంగాణ పోరాటంలో తన వంతు కృషి చేసి బంజారా జాతికే వన్నెతెచ్చిన భిక్షు నాయక్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం విశేషమన్నారు.ఒక హాస్య బ్రహ్మ శంకర్ నారాయణ పాల్గొనడం సభకు, తన వాక్చాతుర్యంతో సభకు వెన్నె తెచ్చినారని తెలిపారు.సాహిత్య రంగంలో ఎనలేని కృషి చేస్తున్న గంట మనోహర్ ఈ సభలో విశిష్ట అతిథిగా పాల్గొనడం చాలా గొప్ప విషయం అని అలాగే రాయప్రోలు విజ్ఞేశ్వర రావు సాహిత్య రంగంలో అగ్రగామిగా ఉన్న కొంత కాలం ఈ సభకు కేటాయించి స్త్రీలు అని రంగాల్లో ముందున్నారు వారికి కావలసిన విషయాలందు మా చేయూత తప్పకుండా ఉంటుందని,సుధా కృష్ణంరాజు అన్ని విషయాల్లో ముందున్నారు వారిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని కొనియాడారు.గుత్తికొండ కిరణ్ కుమార్,శ్రీనివాస్ రావు,వికలాంగుల సాధన కమిటీ చైర్ పర్సన్ గా ఉంటూ వికలాంగుల కోసం, సమాజ సేవలో తన వంతు ముద్ర వేసుకొని,ఆశ లేని వాడు వికలాంగుడు అని స్ఫూర్తిదాతగా తమ వంతు ఎన లేనికృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తనకు అవకాశం కల్పించిన సుధా కృష్ణంరాజుకు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.తను తన వంతుగా సమాజ సేవలో విద్యారంగంలో ఆడపిల్లలకు వారికి కావలసిన సదుపాయాలలో తన వంతు కృషిగా కస్తూరిబా విద్యాలయాలు, మహాత్మా జ్యోతి బా పూలే విద్యాలయాలు,మోడల్ స్కూల్స్ అలాగే ట్రైబల్ వెల్ఫేర్,సోషల్ వెల్ఫేర్ లలో చదువుతున్న రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులకు కావాల్సిన స్టడీ మెటీరియల్ అలాగే మోటివేషన్ క్లాసెస్ లో పాల్గొంటూ ఇలా ఈ కార్యక్రమాల్లో పాల్గొంటున్నానని తెలిపారు.మహిళలు అన్ని రంగాలలో ఆహ్లాదకరమైన వాతావరణంలో తమ వంతు కృషి చేస్తూ భారతదేశంలో ఆదర్శమైన స్త్రీమూర్తిలా వెలుగొందాలని కోరారు.భువన రాధా ఆధ్వర్యంలో గాయనీ గాయకులు జ్యోత్స్న,ప్రదీప్, చంద్రమౌళి,కొండలరావు,నాగ శివరాం,యూట్యూబ్ యాంకర్ మహేశ్వరి,ప్రముఖ జర్నలిస్ట్ లత పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని తన భుజస్కందాలపై వేసుకొని బాటసారి ఆర్గనైజర్,సెక్రెటరీ కొండ రవీంద్ర అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు, ధన్యవాదములు తెలిపారు.

# అండర్-19 వరల్డ్‌కప్ టీ20 మహిళ విజేత భారత్

**అండర్ 19 వరల్డ్ కప్ టీ20 మహిళ విజేత జట్టుకు శుభాకాంక్షలు ..మీ లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం.**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 2 (తరంగాలు)** అండర్ 19 రెండోసారి వరల్డ్‌కప్‌ను కైవసం చేసుకున్న భారత మహిళల జట్టు అద్భుతమైన ప్రదర్శన పట్ల ఆనందం వ్యక్తం చేసిన మాజీ జాతీయ సీనియర్ ఖోఖో అథ్లెటిక్ క్రీడాకారుడు మహబూబాబాద్ అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు జరిగిన అండర్ 19 మహిళల ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్ లో సౌతాఫ్రికా మహిళల జట్టుపై భారత మహిళల జట్టు 9 వికెట్ల తేడాతో గెలుపొందిన ఫైనల్ మ్యాచ్ లో సౌతాఫ్రికా మహిళల జట్టు 82 పరుగులకే ఆలౌట్ కావడంలో బౌలింగ్ లో కీలకపాత్ర పోషించిన మన తెలంగాణ రాష్ట్రం భద్రాచలం నకు చెందిన గొంగడి త్రిష 3 వికెట్లు తీసి ప్రతిభ చాటడమే కాకుండా బ్యాటింగ్ లోనూ అద్భుతమైన ప్రదర్శన చేసి 44 పరుగులు చేసి భారత జట్టు తొమ్మిది వికెట్ల తేడాతో గెలుపొందడంలో కీలకపాత్ర పోషించిందని ఆద్యంతం ఈ ప్రపంచ కప్ లో ఆల్ రౌండర్ గా అద్భుతమైన ప్రదర్శన చేసి మ్యాన్ ఆఫ్ ద సిరీస్ గా నిలవడం గొప్ప విషయమని భవిష్యత్తులో ఇలాంటి అద్భుతమైన ప్రదర్శన చేస్తూ మన రాష్ట్రానికి దేశానికి తనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు.

# వికసిత్ భారత్ కు ఒక రోడ్ మ్యాప్ కేంద్ర ప్రభుత్వ ప్రవేశ పెట్టిన బడ్జెట్

**-బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గూదే మధుసుదన్ యాదవ్**



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 02(తరంగాలు):** కేంద్ర బడ్జెట్ 2025-26 కేవలం లెక్కల పద్దు మాత్రమే కాదు, ఇది భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికత, స్వావలంబన, వృద్ధి మరియు శ్రేయస్సుతో కూడిన వికసిత్ భారత్‌కు ఒక రోడ్ మ్యాప్. రైతు సంక్షేమం నుంచి మధ్యతరగతికి ఉపశమనం వరకు, మహిళలు, యువతకు సాధికారత కల్పించడం నుంచి స్టార్టప్‌లకు ప్రోత్సాహం వరకు, మౌలిక సదుపాయాల కల్పన నుండి పెట్టుబడులను ప్రోత్సహించడం వరకు, ఈ బడ్జెట్ దేశంలోని ప్రతి ఒక్కరిని, వారి కలను సాకారం చేసే దిశగా ముందుకు తీసుకెళ్తోంది. సాహసోపేతమైన, సమ్మిళిత మరియు భవిష్యత్తుకు బంగారు బాట చూపేలా ఉన్న ఈ బడ్జెట్‌ను రూపొందించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్లకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని మోత్కూర్ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు గుదే మధుసుదన్ యాదవ్ పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.గుదే మధుసూదన్ యాదవ్ బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మోత్కూరు

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మహబూబాబాద్ ఎమ్మెల్యే డా " భూక్యా మురళీ నాయక్ దంపతులు







## -నూతన వధూవరులను ఆశీర్వదించిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డా.భూక్యా మురళి నాయక్-ఉమా దంపతులు

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 02 (తరంగాలు)** మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో ( పి ఎస్ ఆర్) ఫంక్షన్ హాల్లో వద్దిరాజు వెంకటేశ్వర్లు-పద్మ గార్ల కుమార్తె చి॥ల॥సౌ॥ సాగారిక - చి॥ వెంకట్ వరుణ్ వివాహానికి హాజరైన నూతన నవ వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.పట్టణ కేంద్రంలో బాలాజీ ఫంక్షన్ హాల్లో శ్రీమతి & శ్రీ శ్రీరాం లలిత - నాగన్న గార్ల కుమారుడు చి॥ విక్రమ్ - చి॥ల॥సౌ॥ శృతి వివాహానికి హాజరైన నూతన నవ వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# గుండెపోటుతో హెడ్ కానిస్టేబుల్ సోమేశ్వరరావు మృతి

## -నివాళులర్పించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 2, (తరంగాలు)** డోర్నకల్ పోలీస్ స్టేషన్లో రైటర్ గా విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ సోమేశ్వరరావు ఆదివారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు.దంతాలపల్లి మండలం పెద్ద ముప్పారం గ్రామంలోని హెడ్ కానిస్టేబుల్ నివాసానికి వెళ్లి మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ సోమేశ్వరరావు పార్థివ దేహానికి నివాళు లర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి,కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామన్నారు. హెడ్ కానిస్టేబుల్ మృతిపై ఎస్పీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# మరిపెడ మండల, పట్టణ కమిటీ నియామకం

**జనాభా ప్రాతిపదికన బీసీలకు సీట్లు కేటాయించాలి...జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బండారు వెంకటరమణ.**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 02 (తరంగాలు)** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు జనాభా ప్రాతిపాధికన సీట్లు కేటాయించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బండారు వెంకట రమణ అన్నారు, మరిపెడ మండల కేంద్రములో జరిగిన మండల కమిటీ ఎన్నిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు,మండల అధ్యక్షులు గా దిగజర్ల ముఖేష్, ప్రధాన కార్యదర్శిగా మామిడాల మునేష్, మరిపెడ పట్టణ కమిటి అధ్యక్షులు గా దేవరశెట్టి లక్ష్మీనారాయణ లను నియమించి నియామాక పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ జనాభాలో అత్యధికంగా వున్న బీసీ లకు చట్ట సభల్లో అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు, వచ్చే స్థానిక ఎన్నికల్లో బీసీ లకు జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు కేటాయించి తగు స్థానాల్లో పోటీ చేసేలా అవకాశం కల్పించి బీసీ లకు సమచిత న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు,ఈ కార్యక్రమం లో పాల్గొన్న రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు టి. మురళీధర్ స్వామి, జిల్లా నాయకులు తోట లాలయ్య, గంధసిరి కృష్ణ, గంగరబోయిన రమేష్ లు కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేసారు.

తరంగాలు జాతీయ దిన పత్రిక Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

## రెండు అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర విలీన సభ కరపత్రల ఆవిష్కరణ





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 2 (తరంగాలు)**

అరుణోదయ సంస్కృతిక సమైక్య 1974న హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ లో అరుణోదయ సంస్థ ఆవిర్భావించింది. ఆవిర్భావ నాటి నుండి నేటి వరకు రాజిలేని పోరాటాలు నిర్వహించారు నిర్భందా ప్రయోగించిన ప్రభుత్వలు ప్రజావ్యతేరేక విధానాలు ఆవాలభిస్తేదానిని నిరసిస్తూ అ రాజ్య హింస కు వ్యతేరేకంగా అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో అనేక పోరాటలు నిర్వహించడం జరిగిందని. అలాంటి సంఘము భావస్వరూప్యత అనుసరంగా పలుమార్లు చర్చలు జరిగి ఫిబ్రవరి 5న,విలీన సభను నిర్వహిస్తుందని, దాని సంబందించిన కరపత్రలను మహబూబాబాద్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో మహబూబాబాద్ మండలం లక్ష్మి పురం (బి ), కంబాలపల్లి గ్రామాలల్లో విలీన సభ కరపత్రలను ఆవిష్కరణ చేసారు. అనంతరం అరుణోదయా సాంస్కృతిక సమాఖ్య జిల్లా ఆద్యక్షులు కుక్కముడి యాకయ్య,జిల్లా ప్రధానకార్యదర్శి చారి హరీష్ మాట్లాడుతూ...పాట ప్రభుత్వలను ప్రశ్నించాలని, పాట ప్రజల పక్షం నిలవాలని అలాంటి పాట దొరగాడిలల్లో ఊడిగం చేస్తుంది, చేయబోతుందని అలాంటి విషపు ప్రచారాన్ని ఈకతో జామకట్టి విప్లవన్ని బతుకంతా రగిలిస్తుందని వారు అన్నారు ఈ విలీన సభను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, కవులు, కళాకారులూ, రచయితలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమం లో మాదారపు నాగరాజు,విమల,పాముల కళమ్మ, యశోద,ఉమా, ఎర్రమ్మ, మౌనిక,మాధవి, జ్యోతి,వెంకన్న, వెంకటేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు

## పూర్వవిద్యార్థులచే సన్మానం అందుకున్న డాక్టర్ లింగంపల్లి రామచంద్ర



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 02(తరంగాలు):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలోని ఏ ఎన్ ఆర్ గార్డెన్లో కవివ్యాసాల వ్యాసుడు డాక్టర్ లింగంపల్లి రామచంద్ర 80 వసంతాలు పూర్తి చేసిన సందర్భంగా పూర్వ విద్యార్థులు వారికి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ప్రభుత్వ విప్ ఆలేరు తాజామాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పాల్గొని రామచంద్రని సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ బి ఆర్ ఎస్ పార్టీపట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్,మాజీ కౌన్సిలర్ బేతి రాములు,ఏఎంసి మాజీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, షరాబు సంతోష్,కుతాటి అంజన్ కుమార్,ఎండి ఫయాజ్,తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరులో వివాహ కార్యక్రమాలలో పాల్గొన్న కల్లూరి రామచంద్రారెడ్డి





**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 02(తరంగాలు):**

యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం మైలారం గ్రామానికి చెందిన సుర్వి వెంకటేష్ గౌడ్ చెల్లెలు రెషిత-పురుషోత్తంల వివాహం సూర్య ఫంక్షన్ హల్(రంగాపురం చౌరస్తా)లో జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఆలేరు నియోజకవర్గంలోని యిమ్మడి నరసింహారెడ్డి కన్వెన్షన్ హల్ లో తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన దోమకొండ పద్మ-గాలయ్య గుప్తల కుమార్తె సంధ్య-శివసాయి గుప్తల వివాహానికి హాజరై నూతన వదువరులను తుర్కపల్లి మండల నాయకులతో కలిసి ఆశీర్వదించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రా రెడ్డి.

# బిల్డర్ వేణుగోపాల్ రెడ్డి ఆత్మహత్య ముమ్మాటికి ప్రభుత్వ హత్యే





**-మాజీమంత్రి తన్నీరు హరీష్ రావు**

**తరంగాలు కుత్బుల్లాపూర్**

తెలంగాణ రాష్ట్రంలో "హైడ్రా ఏర్పాటు - రియల్ ఎస్టేట్ రంగం కుదేలు" తో అప్పుల పాలైన కొంపల్లికి చెందిన బిల్డర్ వేణుగోపాల్ రెడ్డి ఆత్మహత్యకు పాల్పడగా ఆదివారం మాజీ మంత్రివర్యులు హరీష్ రావు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కొంపల్లిలోని వేణుగోపాల్ రెడ్డి నివాసంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి వర్యులు హరీష్ రావు , ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ లతో ఆత్మహత్యకు పాల్పడిన బిల్డర్ వేణుగోపాల్ రెడ్డి కుటుంబ సభ్యులతో కాంగ్రెస్ పాలన, కుదేలైన రియల్ ఎస్టేట్ వ్యాపారంపై ఇంట్లో చర్చించిన విషయాలను హరీష్ రావు కు తెలియజేశారు. మార్పు కోసం నేను కాంగ్రెస్ కు ఓటు వేసి ఆగమయ్యారు. నా ఓటు వృధాగా పోయిందని బాధ ఉంది.గతంలో బిల్డర్ లాంటి బ్యాంకర్లు మేము ఇస్తామేమిస్తామంటూ లోన్లకు ఎగబడేవారు, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుచేసిన హైడ్రా తో నిజాయితీగా లేఅవుట్లు వేసిన మనలాంటి బిల్డర్ల వైపు, మన వెంచర్ల వైపు కొనుగోలుదారులు అనుమానంగా చూస్తున్నారు. ప్లాట్లు కొనాలంటే ఎందుకో ఇబ్బంది పడుతున్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే రియల్ ఎస్టేట్ వ్యాపారం మంచిగా సాగింది, మార్పు మార్పు అంటూ కాంగ్రెస్కు ఓటు వేసి ఆగమయ్యాం.అనంతరం విలేకరుల సమావేశంలో మాజీ మంత్రివర్యులు హరీష్ రావు, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ లు మాట్లాడుతూ...బిల్డర్ వేణుగోపాల్ రెడ్డి ఆత్మహత్య ప్రభుత్వ హత్యేనని, ప్రభుత్వ అసమర్థ పాలన - అనాలోచిత నిర్ణయాలతోనే రాష్ట్రంలో రియల్టర్ల, బిల్డర్ల ఆత్మహత్యలు పెరిగాయన్నారు.పిల్లల పెళ్లిళ్ల కోసం చదువుల కోసం ఆపదలో ఉన్న వారు అమ్ముకుందామంటే ప్లాట్లు అమ్ముడుపోని దుస్థితి నెలకొంది.గత పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ రియల్ ఎస్టేట్ రంగంలో దేశం మొత్తం తెలంగాణ వైపు చూసేలా, విదేశీ సంస్థలు పెట్టుబడులు పెట్టేలా హైదరాబాద్ ను పెట్టుబడులకు స్వర్గధామంగా మారిస్తే, నేడు కాంగ్రెస్ పాలకులు మాత్రం వారి అనాలోచిత నిర్ణయాలతో ప్రజలను భయపెట్టే విధంగా హైడ్రాను ఏర్పాటుచేసి పెట్టుబడులు ముంబై, నోయిడా, బెంగుళూరు వంటి ప్రాంతాలకు తరలిపోయే విధంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దిగజార్చారు.బిల్డర్ వేణుగోపాల్ రెడ్డి ఆత్మహత్యతో వారి కుటుంబ సభ్యులు దిక్కుతోచని పరిస్థితిలో ఉంటే ప్రభుత్వం కానీ, బిల్డర్ అసోసియేషన్ సభ్యులు ఎవరు వేణుగోపాల్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించకపోవడం బాధాకరం. ంవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ అంటే నాకు బాగా తెలుసు అని మాటల్లో చెప్పడం కాదు, మీరు వచ్చి వేణుగోపాల్ రెడ్డి కుటుంబంతో మాట్లాడండి, వారి కష్టాన్ని అర్థం చేసుకోండి, భవిష్యత్తులో మిగతా బిల్డర్లకు ఈ పరిస్థితి రాకుండా చర్యలు చేపట్టండి.బడా బడా బిల్డర్ లతో సమావేశాలు నిర్వహించి రియల్ ఎస్టేట్ అంతా బాగానే ఉందని చెప్పడం కాదు, చిన్నచిన్న బిల్డర్ లతో మాట్లాడండి. రికార్డ్ తే గాని డొక్కాడని బిల్డర్లు ఎంతోమంది రాష్ట్రంలో ఉన్నారు. హెచ్ఎండిఏ, జీహెచ్ఎంసీ పరిధిలో ఆలస్యం ఎందుకు అవుతుంది. లంచాల పేరిట వేదింపులు ఎందుకు ఎక్కువవుతున్నాయి. ఎందుకు రాష్ట్రంలో ఈ పరిస్థితి నెలకొంది. మున్సిపల్ శాఖ మంత్రిగా మీరే ఉన్నారు.రియల్ ఎస్టేట్ రంగంపై సమీక్షా సమావేశం నిర్వహించండి.బిల్డర్ వేణుగోపాల్ రెడ్డి కుటుంబానికి మా బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు.

# వడ్డెర్లను ప్రభుత్వం ఎస్టిలో చేర్చాలి

**-ప్రభుత్వం వడ్డెరను ఆదుకోవాలి**
**-వడ్డెరను తక్షణమే ప్రభుత్వం ఎస్టీలకు చేర్చాలి**
**-వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి**
**-వడ్డెర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎత్తరి గణేష్**



**ఫిబ్రవరి 02(తరంగాలు):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో తెలంగాణ వడ్డెర అండ్ చారిటబుల్ ట్రస్ట్ ఆదివారం రోజు వడ్డెర సంఘం భవనంలో ఆలేరు మండల అధ్యక్షుడు మార్ల సత్తయ్య అధ్యక్షతన మండల ముఖ్య నాయకుల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎత్తరి గణేష్ విచ్చేసినారు. రానున్న రోజుల్లో వడ్డెరలు ఎస్టి సాధన కోసం ఆలేరు నియోజకవర్గంలో ఉన్న వడ్డెర్లంతా కలిసి ఎస్టి సాధన కోసం పనిచేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వడ్డెరకి ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్న వడ్డెరను ఎస్టిలో చేరుస్తానని హామీ ఇచ్చి అలాగే వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని మాట ఇవ్వడం జరిగింది.ఇచ్చిన హామీలను రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .అనంతరం రాజపేట మండల అధ్యక్షునిగా సోమారం గ్రామానికి చెందిన గొలుసుల యాకూబ్ ని నియమించి నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలేరు మండల యూత్ అధ్యక్షులు మార్ల సాయి కుమార్, వనం యాదగిరి, వల్లెపు మల్లేష్, దండుగుల అశోక్, బోట్ల శ్రీనివాస్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## నరాల శోభ కుటుంబాన్ని పరామర్శించిన పద్మశాలి చేయూత



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 02(తరంగాలు):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మరణం పొందిన నరాల శోభ కుటుంబమును పద్మశాలి చేయూత సభ్యులు పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. పట్టణంలోని నరాల శోభ కుటుంబ సభ్యులను పరామర్శించిన చేయూత సభ్యులు వారి కుటుంబమునకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి చేయూత సభ్యులు చిక్క శ్రవణ్ కుమార్, చింతకింది మురహరి,డాక్టర్ సిహెచ్ వెంకటయ్య ,వంగరి శివకుమార్, డాక్టర్ చింతకింది వెంకటేష్, గజ్జెల రమేష్, బేతి బాలరాజు, ఎన్నం సోమరాజు,ఎలగందుల దయాకర్, చింతకింది బాలరాజు, మెరుగు శ్రీధర్, గట్టు రాజు తదితరులున్నారు.

## రామచంద్రామృతం అభినందన సంచిక ఆవిష్కరణ





**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 02(తరంగాలు):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో ఆదివారం రోజు కవి సౌజన్య వ్యాసాల వ్యాసుడు మహోపాధ్యాయ డాక్టర్ లింగంపల్లి రామచంద్ర 80 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 'రామచంద్రామృతం' అభినందన సంచిక ఆవిష్కరణ మరియు గురు సత్కారం కార్యక్రమంలో భాగంగా ఏకశిల విద్యార్థినిలు స్వాగత నృత్య ప్రదర్శన ఇవ్వనైనది. 9వ తరగతి విద్యార్థులు జి శ్రీనిధి,ఎస్ వైష్ణవి, బి చైతన్య,బి సోనీ,ఎ శ్రీజ మరియు ఇంచార్జ్ టీచర్స్ ఇ సిద్దేశ్వర్,కె పుష్ప పాల్గొన్నారు. ఏకశిల మేనేజ్మెంట్ ప్రిన్సిపల్ ఇందిరా ఉపేందర్ రెడ్డి, సాయి నికేతన్ రెడ్డి, వంశీధర్ రెడ్డి, పాల్గొన్నారు.

# నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి









**-నిర్లక్ష్యంగా వ్యవహరించిన పలువురు అధికారులు, సిబ్బందికి షో కాజ్ నోటీసులు జారీ**

**-డైనింగ్ హాల్,కిచెన్ షెడ్ లలో పరిశుభ్రత పాటించాలి**

**-నెక్కొండలో పలు ప్రభుత్వ వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**

**వరంగల్ ప్రతినిధి /2 ఫిబ్రవరి, తరంగాలు :** వసతి గృహాలలో నిర్వహణ సక్రమంగా జరగకపోవడంపై వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా ఆగ్రహం వ్యక్తం చేస్తూ పలువురు అధికారులు, సిబ్బందికి షో కాజ్ నోటీసులు జారీ చేశారు.ఆదివారం వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల, ప్రభుత్వ పోస్ట్ మెట్రిక్ ఎస్సి బాలుర వసతి గృహం, పోస్ట్ మాట్రిక్ బాలికల వసతి గృహం, పెద్ద కొర్పోల్ లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కెజిబివి) లను కలెక్టర్ డాక్టర్ సత్య శారద, స్థానిక తహశీల్దార్ రాజ్ కుమార్, ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్ లతో కలిసి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా వసతి గృహాల్లో రిజిస్టర్లు,వంట గదిని, డైనింగ్ హాల్ ను,స్టోర్ రూమ్ లలో సరకులను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు.నెక్కొండ ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల, నూతన మెనూ ప్రకారం ఆదివారం మటన్ కు బదులుగా చికెన్ వడ్డించడం పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రిన్సిపల్ లకు షో కాజ్ నోటీసులు జారీ చేశారు.కెజిబివి లో భోజనం నాణ్యతతో సక్రమంగా అందించడం లేదని కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా, నాణ్యతో రుచికరమైన ఆహారం అందియ్యాలని ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మెనూ ను కచ్చితంగా అమలు చేయాలని, భోజనం తయారు కోసం నాణ్యమైన వస్తువులను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ ,కేర్ టేకర్ లు భోజనం వండే సమయాలలో, విద్యార్థులు భోజనం చేసే సమయాలలో కిచెన్ షెడ్, డైనింగ్ హాల్ లలో ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం కోసం తయారు చేసిన వంట పదార్థాలను కలెక్టర్ పరిశీలించారు.వంట వండే సిబ్బంది చూసి శుభ్రతతో ఉండాలని సూచించారు. డైనింగ్ హాల్ , కిచెన్ షెడ్ పరిశుభ్రత పాటించాలని లేనిచో కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.పోస్ట్ మెట్రిక్ ఎస్సి బాలుర వసతిగృహంలో





విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు.తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ జూనియర్ కాలేజీలో రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించక పోవడంపై అకౌంటెంట్ కు, వార్డెన్ కు, విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఏటీపీ ప్రదీపాకు, ప్రిన్సిపల్కు షో కాజ్ నోటీసులు జారీ చేశారు.అదేవిధంగా కేజీబీవీ నెక్కొండలో సక్రమంగా స్టోర్ రూమ్ నిర్వహించకపోవడం, ఉడకని అన్నం పిల్లలకు పెట్టడం, మెను ప్రకారం విద్యార్థులకు మటన్ పెట్టకపోవడం , ఉపాధ్యాయులు సక్రమంగా బోధించకపోవడం, క్రీడా పరికరాలు అందించడం లేదని విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా ప్రత్యేక అధికారికు, గణిత శాస్త్రాల టీచర్లకు షో కాజ్ నోటీసులు జారీ చేశారు.కెజిబివి లో ప్రిన్సిపల్, రెసిడెన్షియల్ స్కూల్ జూనియర్



కాలేజీలో వార్డెన్ అనధికారికంగా విధులకు గైరుహజరు అవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ కలెక్టర్ షో కాజ్ నోటీసులు జారీ చేశారు.వసతి.గృహాల్లో ఫిర్యాదుల పెట్టెలను కలెక్టర్ స్వయంగా తెరచి ఫిర్యాదులను పరిశీలించారు.ఏ సమస్య ఉన్నను నిర్భయంగా ఫిర్యాదు చేయవచ్చని,సదుపాయల, విద్యా పరంగా కూడా సూచనలు చేయవచ్చని కలెక్టర్ విద్యార్థులను కోరారు. వసతి గృహాల్లో మనమ్మతులు చేయుటకు గాను మండల ప్రత్యేక అధికారి బృందం వసతి గృహాలను పరిశీలించి చేయాల్సిన మరమ్మత్తులు నివేదిక వెంటనే సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# లక్ష డప్పులు వెయ్యి గొంతులు ప్రదర్శనను ఫిబ్రవరి 7న విజయవంతం చేయండి

**-ఏకు శంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి**



**పరకాల 2 ఫిబ్రవరి తరంగాలు**
మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం ఈనెల 7న తలపెట్టిన లక్ష డప్పులు వేల గొంతుల మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని ఆదివారం పరకాల మండలం నాగారం గ్రామంలో ప్రచారం నిర్వహించి నూతన గ్రామ కమిటీ నిర్మాణం చేసిన అనంతరం ఏకు శంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గ్రామ మాదిగ రక్త బంధువులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చిర్ర చిటికెన పుల్ల సంకన డప్పు వేసుకొని ప్రతి ఇంటి నుండి బయలుదేరి హైదరాబాద్ కు తరలివచ్చి మాదిగల ఆత్మగౌరవానికి ప్రతీక అయినటువంటి డప్పును ప్రపంచానికి చాటి చెప్పేలా లక్షలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. నాగారం ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ అధ్యక్షునిగా పసుల రాజశేఖర్ మాదిగ, ఉపాధ్యక్షులుగా పసుల రవి, చిలువేరు సాంబయ్య మాదిగలు, ప్రధాన కార్యదర్శిగా రామంచ ఆదినారాయణ మాదిగ, కార్యదర్శిగా పోలేపాక రాజేష్, పసుల భీమరాజు మాదిగలు, ప్రచార కార్యదర్శిగా పసుల మధుకర్ మాదిగ, కోశాధికారిగా పసుల సాంబయ్య మాదిగ, గౌరవ సలహాదారులుగా పసుల సంపత్, పసుల శ్రీనివాస్, ఈర్ల అశోక్, బొమ్మకంటి శంకర్, పసుల రమేష్ మాదిగలను, కార్యవర్గ సభ్యులుగా మామిడి రత్నాకర్, పరికి శ్రీనివాస్, రత్న కరుణాకర్, పసుల స్వామి, మామిడి స్వామి, మాదిగలను ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది.

## మైనార్టీ ఉద్యోగుల అసోసియేషన్ క్యాలెండర్ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 02(తరంగాలు):**
తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఉద్యోగుల సర్వీస్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి అధ్యక్షులు మహమ్మద్ లాయక్ అలీ ఆధ్వర్యంలో నూతన 2025 సంవత్సరం క్యాలెండర్ ను జిల్లా కలెక్టర్ హనుమంతరావు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉద్యోగస్తులు మంచి గుర్తింపు తెచ్చుకోవాలని అన్నారు. అనంతరం జిల్లా కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి జగన్ కుమార్ గౌడ్ మరియు జిల్లా అధ్యక్షులు మహమ్మద్ లాయక్ అలీ ప్రధాన కార్యదర్శి అజయ్ హుస్సేన్ రాష్ట్ర కోఆర్డినేటర్ జమాల్ షరీఫ్ ఫరాతుల్లా బియబాని ముజఫర్ అలీ బాబా మిస్బావుద్దిన్ మహమ్మద్ అష్రోచ్ ఖయ్యూం జాఫర్ ఉద్దీన్ సలీం సలీం పాషా అక్బర్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు పెండింగ్లో ఉన్న డబ్బులు చెల్లించాలి..

**-జల్లే జయరాజు సిఐటియు మండల కార్యదర్శి.**




**కేసముద్రం,ఫిబ్రవరి 2, (తరంగాలు)**
ఆదివారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రగడ్డలో రాపోలు సమ్మయ్య అధ్యక్షతన సమావేశమైన సందర్భంగా సిఐటియు నాయకులు జల్లే జయరాజు పాల్గొని మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో భాగంగా 2024వ సంవత్సరంలో ఉపాధి హామీ కూలీలు ఆటోలలో వెళ్లి కూలి పనులు చేసిన ఇప్పటివరకు కూలీలకు డబ్బులు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం కూలీలకు డబ్బులు చెల్లించడంలో అధికారులు ఎందుకు జాప్యం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఉపాధి హామీ కూలీలకు పెండింగ్లో ఉన్న డబ్బులు చెల్లించాలని, లేనియెడల సంబంధిత ఆఫీసు ముందు సిఐటియు ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలతో ధర్నా చేపడతామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ఉపాధి హామీ పనికి ముడి పెట్టకుండా నిరుపేదలందరికీ సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడమైనది. ఈ కార్యక్రమంలో రాపోలు యాకమ్మ భూలక్ష్మి ఆలకుంట్ల సమ్మక్క ముద్దంగుల సరిత రాపోలు స్వరూప సావిత్ర సమ్మక్క ముద్దంగుల శారద సంపత్ సరిత రాజు శిరీష తదితరులు పాల్గొన్నారు.

## హలో బీసీ చలో వరంగల్ రాజకీయ యుద్ధ బేరి సభ విజయవంతం

**-చేసిన బీసీ సోదర సోదరీ మణులందరికి పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు**

**-తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు ఎరుకల వెంకటేష్ గౌడ్**



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 02(తరంగాలు):**
ప్రశ్నించే గొంతుక బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలంగాణ రాష్టానికి కాబోయే ముఖ్యమంత్రి ప్రస్తుత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నాయకత్వంలో వరంగల్ జిల్లా హన్మకొండ ఆర్ట్స్ & సైన్స్ కళాశాల ఆవరణలో నిర్వహించిన హలో బీసీ చలో వరంగల్ రాజకీయ యుద్ధ బేరి సభకు లక్షలాదిగా తరలివచ్చి తీన్మార్ మల్లన్నను ఆశీర్వదించి సభను విజయవంతం చేసిన బీసీ సోదర సోదరీ మణులందరికి పేరు పేరునా హృదయ పూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామని తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు ఆలేరు నియోజకవర్గ కాంగ్రెసు పార్టీ నాయకులు ఎరుకల వెంకటేష్ గౌడ్ పత్రికల వారికి విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

## బొడ్డు నర్సయ్య కుటుంబానికి 50కిలోల బియ్యం అందచేత



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 02(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సాయిగూడెం గ్రామంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల స్ఫూర్తి మేరకు బయ్యా జ్ఞానేందర్ సహకారంతో అనారోగ్యంతో మరణించిన బొడ్డు నర్సయ్య కుటుంబానికి 50కిలోల బియ్యం అందచేసారు. ఈ కార్యక్రమంలో సాయిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు నల్లమాసా రమేష్ సెక్రటరీ గజ్జల శేఖర్ జాయింట్ సెక్రటరీ మాకబౌల్ నల్లమాసా కృష్ణ గంగాధరి ఉపేందర్ దంతురి వెంకటేష్ గ్యార సంపత్ శ్రీరాంమోజు రమేష్ గోవిందు మల్లేష్ భీమగాని సాయిరాం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆయుర్వేదిక్ ఆసుపత్రిని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్ కార్యాలయం ప్రారంభం

**ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 02(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని రైల్వే స్టేషన్ ఎదురుగా డాక్టర్ ఖాన్ ఆయుష్మాన్ ఆయుర్వేదిక్ ఆస్పత్రిని ప్రారంభించారు. అనంతరం ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ డెమోస్టిక్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్ కార్యాలయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## నివాళులర్పించిన చల్లా ధర్మారెడ్డి..



**పరకాల 2 ఫిబ్రవరి తరంగాలు**
పరకాల మండలం వెల్లంపల్లి గ్రామ బిఆర్ఎస్ నాయకులు పెండ్యాల రవీందర్ తండ్రి పెండ్యాల సమ్మయ్య కొద్దిరోజుల క్రితం మృతిచెందడం జరిగింది. పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదివారం రోజున సమ్మయ్య నివాసానికి చేరుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అదేవిధంగా ఇటీవలే మృతిచెందిన వడ్ల మల్లయ్య కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పరార్శించారు. ఆయన వెంట పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

## శ్రీవెన్ ఎంక్లేవ్ పార్కును ప్రారంభించిన ఎమ్మెల్యే



**తరంగాలు కుత్బుల్లాపూర్**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 - గాజులరామారం డివిజన్ శ్రీవెన్ ఎంక్లేవ్ లో సుందరీకరించిన పార్క్ -1,2,3 లను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ...కాలనీ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు కాలనీలోని పార్కులకు నిధులు కేటాయించి అభివృద్ధి పరచామని రానున్న రోజుల్లో కూడా కాలనీలో మౌలిక వసతుల కల్పనకు చేస్తానని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కాలనీవాసులతో వాలీబాల్ ఆడుతూ అలరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కార్పొరేటర్ రావుల శేషగిరి, పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, నాయకులు చెట్ల వెంకటేష్, ఆసిఫ్, ప్రసాద్, శ్రీ వెన్ ఎంక్లేవ్ అధ్యక్షులు అనంతం రంగా రావు, ప్రధాన కార్యదర్శి సాజిద్ హుస్సేన్, కోశాధికారి గంగాధర్ రెడ్డి, సభ్యులు ప్రదీప్ రెడ్డి, గోపి కుమార్, ఎస్. శ్రీనివాస్ మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన నడికూడ మాజీ జెడ్పిటిసి



**నడికూడ 2 ఫిబ్రవరి తరంగాలు**
నడికుడ మండలంలోని నర్సక్క పల్లె సాయిరాం గార్డెన్స్ లో వరికోలు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఓనపాకల రాధ - రాజయ్య కుమార్తె శ్రీవిద్య వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన నడికుడ మండలం మాజీ జెడ్పిటిసి కొడపాక సుమలత కరుణాకర్ కౌకొండ ఎంపీటీసీ సతీష్ తెలంగాణ మాదిగ జర్నలిస్టుల పురం హనంకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడెపాక భాస్కర్ కె. సాయి

## శ్రీరేణుక ఎల్లమ్మ ఫ్యామిలీ రెస్టారెంట్, దాబా హెూటల్ ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 02(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని సాయిబాబా మందిరం దగ్గర శ్రీ రేణుక ఎల్లమ్మ ఫ్యామిలీ రెస్టారెంట్ మరియు దాబా హెూటలను ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదివారం రోజు ప్రారంభించినారు. ఈ సందర్భంగా హెూటల్ యజమాని నామోజు రాజు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చింతల ఫణి శ్రీనివాస్ రెడ్డి, కట్టే గుమ్ముల సాగర్ రెడ్డి, కూళ్ల నరసింహులు, దోనకొండ కృష్ణ,ద్వారపు శంకర్, బాలరాజ్ గౌడ్, భరత్ గౌడ్,శివ, తరుణ్,సాయి, మహేష్, మొదలగువారు పాల్గొన్నారు.

## మృతురాలు యెల్లంల మణెమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన కల్లూరి



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 02(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మోటకొండూరు మండల కాంగ్రెసు పార్టీ మాజీ అధ్యక్షులు యెల్లంల సంజీవ రెడ్డి మాతృమూర్తి యెల్లంల మణెమ్మ ఇటీవల చనిపోయిన సందర్భంగా సంజీవ రెడ్డని మరియు వారి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రా రెడ్డి మరియు జిల్లా & మండల నాయకులు.

## కెహెచ్చ్ఆర్ ఫౌండేషన్ తరపున మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 02(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రహీంఖాన్ పేట గ్రామంలో గురుకు ఎల్లమ్మ అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కెహెచ్చ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో 5,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు, కర్రె ఐలయ్య, కొత్త నర్సిరెడ్డి, దుంప పరశురాములు, బూడిద అంజనేయులు, బూడిద మహేష్, గురుకు నరసింహ, గురుకు యాదగిరి, గంధమల్ల ముత్తయ్య, నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వివిధ వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్





**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 02(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ ఆదివారం రోజు వివిధ ప్రాంతాల్లో వివిధ వివాహ కార్యక్రమాల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ వివిధ శ్రేణులు పాల్గొన్నారు.

## లక్ష డప్పులు వెయ్యి గొంతుల కార్యక్రమ కరపత్రాన్ని ఆవిష్కరించిన మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి



**కేసముద్రం,ఫిబ్రవరి 2, (తరంగాలు)** కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో ఎమ్మార్పీఎస్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బిర్రు యుగంధర్ మాదిగ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7 న హైదరాబాదులో నిర్వహిస్తున్న లక్ష డప్పుల వెయ్యి గొంతులు కార్యక్రమ కరపత్రాన్ని ఆదివారం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కంటిపూడి అరుణ్ కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము నాగరాజు మాదిగ,అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు వల్లందాసు రవి మాదిగ, టి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పందుల సంజీవ మాదిగ, ప్రాంతీయ రాష్ట్ర రవాణా అథారిటీ సభ్యులు రావుల మురళి, మార్కెట్ డైరెక్టర్ చిదురాల వసంతరావు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి సమాజంలో పత్రికల పాత్ర చాలా కీలకమైంది



**-తరంగాలు జాతీయ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎస్సై మురళీధర్ రాజ్**

**కేసముద్రం, ఫిబ్రవరి2,(తరంగాలు)** నేటి సమాజంలో పత్రికల పాత్ర చాలా కీలకమైందని కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్ అన్నారు. ఆదివారం కేసముద్రం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కార్యాలయంలో తరంగాలు దినపత్రిక నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఎస్సై మురళీధర్ రాజ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై మురళీధర్ రాజ్ మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా రాస్తున్న తరంగాలు దినపత్రిక యాజమాన్యానికి ,విలేకర్లను అభినందించారు. డ్రగ్స్ , సైబర్ నేరాలపై ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని తరంగాలు దినపత్రిక ద్వారా మరోక్కసారి మండల ప్రజలకు తెలియజేస్తున్నామని అన్నారు. దిన పత్రిక బృందానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల తరంగాలు ప్రతినిధి మహేందర్,విలేకరులు మంద విక్రమ్,రాజు చారి ,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 02, (తరంగాలు)** తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదులో వరంగల్ ఉమ్మడి జిల్లా నుండి అత్యధిక సభ్యత్వ నమోదు చేయించిన తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు శ్రీ బండి పుల్లయ్య ను ఆదివారం మహబూబాబాద్ పట్టణంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి యండి ఇమామ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా శ్రీ బండి పుల్లయ్య మాట్లాడుతూ ఏపీలో టిడిపి అధికారంలోకి రావడంతో తెలంగాణ తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో ఎక్కడ లేని జోష్ పెరగడం తెలంగాణలో కూడా పార్టీకీ మళ్లీ పూర్వపు వైభవాన్ని తీసుకురావాలని తహ తహలాడుతున్నారని తెలుగుదేశం పార్టీ ఇటీవల చేపట్టిన సభ్యత్వ నమోదులో తెలంగాణ రాష్ట్రంలో లక్షా 77వేల స్వచ్ఛందంగా సభ్యత్వం చేసుకోవడం నిదర్శనం అని అన్నారు వైయస్సార్సీపి ప్రభుత్వ హయాంలో ఆంధ్రప్రదేశ్ విధ్వంసం జరిగిందని,వ్యవస్థలన్నీ కుప్ప కూలిపోయి గాడి తప్పిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పునర్నిర్మాణం కొరకు చంద్రబాబు నాయుడు రాత్రింబవళ్లు కష్టపడుతున్నారని. ముఖ్యమంత్రిగా శ్రీ నారా చంద్రబాబునాయుడు చేస్తున్న కృషిని యావత్ దేశం అభినందిస్తున్నదని దేశంలోనే ఒక విజన్ ఉన్న మహానేత నారా చంద్రబాబు నాయుడు గారని ఆయన నాయకత్వం పట్ల తెలంగాణలో కూడా అన్ని వర్గాల ప్రజలు విశ్వాసంతో ఆశతో ఎదురుచూస్తున్నారని అన్నారు,టీడీపీ తెలుగు ప్రజల కోసం పుట్టిన పార్టీ



అని, ప్రపంచంలో తెలుగు ప్రజలు నంబర్ 1గా ఉండాలనేదే చంద్రబాబు నాయుడు గారి లక్ష్యమని తెలుగు జాతి అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా నారా చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని అన్నారు. రాబోయే రోజులలో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ కాంగ్రెస్, బిఆర్ ఎస్ పార్టీలకు ప్రత్యామ్నాయ శక్తిగా నిలుస్తుందని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పాలనను ప్రజలు అసహ్యించుకుంటున్నారని బిఆర్ఎస్ పార్టీ మండల కోల్పోయిందని వారి పాలనలో వ్యవస్థలు కుప్ప కూలిపోయాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు గారు చేస్తున్న కృషిని దృష్టిలో పెట్టుకొని తెలంగాణలో కూడా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనే రాబోయే రోజులలో తెలుగుదేశం పార్టీ తెలంగాణలో అధికారంలోకి రావడం ఖాయమని బండి పుల్లయ్య అన్నారు తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి యండి ఇమామ్ గారు మాట్లాడుతూ తెలంగాణలో తెలుగుదేశం పార్టీ లేదని అన్నవారికి ప్రస్తుతం జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమం నిదర్శనమని అన్నారు .తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసనసభ్యులు శ్రీ బండి పుల్లయ్య ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే తెలుగుదేశం పార్టీ సభ్యత్వం అత్యధికంగా చేసి మొదటి స్థానంలో నిలిచారని నిజాయితీగా, నిస్వార్థంతో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి 5చేస్తున్న బండి పుల్లయ్య ను సన్మానించడం అంకితభావంతో పనిచేసే ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్తను సన్మానించిన గౌరవం దక్కిందని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో కేసముద్రం కూడా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యశబోయిన ఐలయ్య, ఇస్లావత్ శశి, అనిల్, భూక్యా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సమ సమాజ స్థాపనలో పత్రికల పాత్ర కీలకం

**-మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి**

**-తరంగాలు పత్రిక క్యాలెండర్ను ఆవిష్కరించిన చైర్మన్**



**కేసముద్రం, ఫిబ్రవరి 2, (తరంగాలు)** సమాజ అభివృద్ధిలో వార్తాపత్రికలు ముఖ్యపాత్ర పోషించాలని మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు. తరంగాలు వార్తాపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్తాపత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను వెలికితీస్తూ సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని అన్నారు. అలాగే సమాజంలోని రుగ్మతలను రూపుమాపడానికి తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని తెలిపారు. నిత్యం ప్రజా సమస్యలను వెలికితీస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని తద్వారా సమ సమాజ స్థాపనకు పాటుపడాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో తరంగాలు దినపత్రిక ప్రతినిధి మిట్ట గడుపుల మహేందర్, అశోక్ రెడ్డి,కల్వల గ్రామం పార్టీ అధ్యక్షులు గండి శ్రీనివాస్,నరసింహారెడ్డి,బొడ్డు బిక్షం, అక్షర దివిటీ రిపోర్టర్ మంద విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్

### -లక్ష డప్పులు వేయి గొంతుకలు ప్రదర్శన, ర్యాలీ గోడపత్రిక ఆవిష్కరణ



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 02(తరంగాలు):** కోట్లాది మంది ప్రజల ఆకాంక్ష ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఫిబ్రవరి 7న నిర్వహించ తలపెట్టిన లక్షడప్పులు-వేలగొంతుకలు ప్రదర్శన,ర్యాలీకి యాదాద్రి భువనగిరి జిల్లా నుండి మాదిగ, మాదిగ ఉపకులాలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఎంఎస్పి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక భువనగిరి జిల్లా కేంద్రంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న నిర్వహించనున్న లక్ష డప్పులు వేల గొంతుకలు ప్రదర్శన, వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన ఎంఎస్పి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ హాజరై మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రతి నియోజకవర్గం, ప్రతి మండలం, ప్రతి గ్రామము నుండి పెద్ద యెత్తున మాదిగ జాతి ప్రతిబిడ్డ సంకకు డప్పు వేసుకొని హైదరాబాద్ నగరానికి తరలివచ్చి మండే మాదిగల గుండె చప్పుడే ఫిబ్రవరి 07 హైదరాబాద్లో "వేల గొంతులు - లక్ష డప్పుల" సంస్కృతిక మహా ప్రదర్శన, ఎస్సి వర్గీకరణ అమలు కోసం ప్రతి వ్యక్తి డప్పుతో వచ్చి రాజధాని గడ్డ మీద రణభేరిని మోగించాలని పిలుపునిచ్చారు. ఎస్సి వర్గీకరణ ద్వారానే మాదిగ, మాదిగ ఉప కులాలకు భవిష్యత్తు, ఇప్పటికే నష్టపోయాం ఇంకా ఆలస్యం చెసుడు మానీ సుప్రీం తీర్పుకు అనుగుణంగా, అసెంబ్లీలో ఇచ్చిన మాటకు కట్టుబడి తక్షణమే ఎస్సి వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్ చేసారు. కొంత మంది స్వార్థపరులైన మాలల ఒత్తిడికి తలొగ్గే రేవంత్ ప్రభుత్వం మాదిగ, మాదిగ ఉప కులాలకు అన్యాయం చేస్తుంది, కమిటీలు, కమిషన్ల పేరుతో కాలయాపన చేస్తుందని అన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి ఫిబ్రవరి 7లోపు ఎస్సి వర్గీకరణ అమలు చేస్తే విజయోత్సవం లేకపోతే చావు డప్పు మోగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమలో యంయస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎమ్మార్పియస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ,యం యస్ పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, ఎమ్మార్పియస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ,యం యస్ పీ జిల్లా అధికార ప్రతినిధి సందేల శ్రీనివాస్ మాదిగ, దళిత ఐక్య వేదిక చైర్మన్ భట్టు రాంచంద్రయ్య మాదిగ, మాదిగ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర నాయకులు బండారు రవివర్ధన్ మాదిగ, జిల్లా కళానేతల సంఘం అధ్యక్షులు మీసాల గణేష్ మాదిగ, ఆలేరు నియోజకవర్గం అధ్యక్షులు జెర్రిపోతుల కర్ణాకర్ మాదిగ, జిల్లా ఉద్యోగుల సంఘం నాయకులు బొడ్డు కృష్ణయ్య మాదిగ, బర్రె సుదర్శన్ మాదిగ, పర్రె వెంకటేష్ మాదిగ,గోపాల్ దాస్ యాదగిరి మాదిగ,దుబ్బ దానయ్య మాదిగ, గజ్జెల్లి వినోద్ మాదిగ, సంగి నవీన్ మాదిగ, ముద్దురి నర్సింగ్ రావు మాదిగ, పాముకుంట్ల బస్వయ్య మాదిగ, వంగూరి స్వామి మాదిగ, ఆకారపు లక్ష్మీనారాయణ మాదిగ,వంకరి శ్రీకాంత్ మాదిగ, కోళ్ల జహంగీర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## అనతికాలంలోనే తరంగాలు దినపత్రికకు ప్రత్యేక గుర్తింపు

### -తరంగాలు దినపత్రిక నూతన సంవత్సర- 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు




**కేసముద్రం, ఫిబ్రవరి 2, (తరంగాలు)** పార్టీలకు అతీతంగా నిజాలు నిర్భయంగా రాస్తూ అనతి కాలంలోనే పత్రిక రంగంలో తరంగాలు జాతీయ దినపత్రిక ప్రత్యేక గుర్తింపు తోపాటు,ప్రజల మన్ననలు పొందుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు అన్నారు.ఆదివారం తరంగాలు దినపత్రిక యాజమాన్యం ప్రచురించిన నూతన సంవత్సరం -2025 క్యాలెండర్ ను కేసముద్రం తరంగాలు దినపత్రిక ప్రతినిధి మిట్టగడుపుల మహేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడ . అనతి కాలంలోనే తరంగాలు దినపత్రిక అందరికి అందుబాటులోకి వచ్చి పాఠకుల మన్ననలను పొందిందని,ఎప్పటికప్పుడు వార్తలను సేకరించి ప్రత్యేక ఎడిషన్లు, క్లిప్పింగ్స్ ఆన్లైన్ ద్వారా పంపుతూ ప్రజలకు, అధికారులకు దగ్గరైందని కొనియాడారు.ఈ కార్యక్రమం లో కేసముద్రం తరంగాలు దినపత్రిక ప్రతినిధి మహేందర్ మిట్టగడుపుల, సారంపల్లి మోహన్ రెడ్డి, పాల్గొన్నారు.

## లక్ష డబ్బులు-వేయి గొంతులు గోడపత్రిక ఆవిష్కరణ



**కేసముద్రం, ఫిబ్రవరి 2, (తరంగాలు)** కేసముద్రం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్ము నాగరాజు ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7 న చలో హైదరాబాద్ లక్ష డబ్బులు వేయి గొంతులు గోడపత్రికను ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మంద విక్రమ్ మాదిగ,ఎమ్మెల్సీ జిల్లా నాయకులు కంటిపూడి అరుణ్ కుమార్ మాదిగ, వీహెచ్పీఎస్ రాష్ట్ర నాయకులు పోలేపాక శంకర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బిర్రు యుగంధర్ మాదిగ,టిఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు పందుల సంజీవ మాదిగ,కేసముద్రం మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు వల్లందాస్ రవి మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల సహాయ కార్యదర్శి వల్లందా శ్రీనాథ్ మాదిగ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మంకాల కట్ట మల్లు మాదిగ,కేసముద్రం విలేజ్ అధ్యక్షులు వల్లందాస్ మహేష్,కోరుకొండ పల్లి అధ్యక్షులు మంకాల కరుణాకర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మంకాల సారయ్య,మంకాల వెంకన్న, పెండల రవి,వల్లందాస్ నవీన్,మట్టె సాగరిక తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన

### -పరకాల ఎమ్మెల్యే రేవూరి



**గీసుగొండ 2 ఫిబ్రవరి తరంగాలు** ఆదివారం గీసుగొండ మండలం కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి ని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి దర్శించుకుని, ప్రత్యేక పూజలను నిర్వహించారు. పరకాల నియోజకవర్గ ప్రజల పైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు ఉండాలని కోరారు. అనంతరం ఆలయ చుట్టు పరిసరాలను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించి, రానున్న జాతర ఏర్పాట్ల పై సమీక్షించారు.

## మాజీ ఎమ్మెల్యే మొలుగురి పరామర్శ.



**పరకాల 2 ఫిబ్రవరి తరంగాలు** పరకాల పట్టణానికి చెందిన మున్సిపల్ వైస్ చైర్మన్ రేగురి విజయపాల్ రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి, బొచ్చు సాల్మన్ తల్లి బొచ్చు కోమరమ్మ, పసుల శ్రీనివాస్ తల్లి పసుల రాధ, సోద దత్తు లు ఇటీవల మృతి చెందగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగురి బిక్షపతి. వారితో పాటు పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, దుబాసి వెంకట స్వామి,దార్న వేణుగోపాల్ తదితరులు ఉన్నారు.

## మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన....

### -బిఆర్ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి



**రాయపర్తి,2 ఫిబ్రవరి, తరంగాలు:** మండలంలోని కాట్రపల్లి గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు మొర్రి రాజేందర్ ఏర్పాటు చేసిన మణికంఠ మినరల్ వాటర్ ప్లాంట్ ను బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా బిల్లా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వాటర్ ప్లాంట్ ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుధీర్ రెడ్డి తో పాటు స్థానిక తాజా మాజీ సర్పంచ్, వాటర్ ప్లాంట్ యాజమాన్యం తదితరులు ఉన్నారు.

## బాధితురాలికి బిల్లా సుధీర్ రెడ్డి పరామర్శ....



**రాయపర్తి,2ఫిబ్రవరి, తరంగాలు :** రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు గాడిపెల్లి రాములు భార్య ఇటీవల ఆరోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుంది. విషయం తెలుసుకున్న మాజీమంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి బాధితురాలని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

# సోనియా, రాహుల్, ప్రియాంకలపై క్రిమినల్ కేసు నమోదు



**ముజఫర్‌పూర్ తరంగాలు**
రాష్ట్రపతి ప్రసంగంపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు కాంగ్రెస్ నేతలు సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీలపై ముజఫర్‌పూర్ చీఫ్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ (సీజేఎం) కోర్టులో ఫిర్యాదు నమోదైంది. రాష్ట్రపతి ప్రసంగం అనంతరం పార్లమెంటు వెలుపల.. ఆమె ప్రసంగం బాగోలేదని చెప్పడం సరికాదనీ, కాంగ్రెస్ నేతలు ద్రౌపది ముర్మును అవమానించేందుకు ప్రయత్నించారని సదరు పోలీస్ స్టేషన్ పరిధిలోని లహ్లాద్‌పూర్ పటాహి నివాసి ముజఫ్ఫాపూర్‌కి చెందిన ప్రముఖ న్యాయవాది సుధీర్ కుమార్ ఝా కోర్టులో ఫిర్యాదు చేశారు. భారత న్యాయ సంహిత(బీఎన్ఎస్) 2023లోని 352, 351(2) (3) 79, 151 61(2) కింద వీరిపై కేసు నమోదైంది. ఆరోపణలు రుజువైతే.. నిందితులకు రెండు నుంచి ఏడేండ్ల వరకు జైలుశిక్ష పడే అవకాశం ఉన్నదని సుధీర్ తెలిపారు. కాగా, ఈ పిటిషన్‌ను ఈనెల 10న కోర్టు విచారించనుంది. కాగా, జనవరి 31వ తేదీన పార్లమెంటు సమావేశాలు ప్రారంభమయ్యాయి. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా మొదటగా ఉభయసభలనుద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించారు. రాష్ట్రపతి ప్రసంగంపై పార్లమెంటు వెలుపల మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు కాంగ్రెస్ సీనియర్ నేత సోనియాగాంధీ "రాష్ట్రపతి ప్రసంగం పేలవంగా ఉంది. చివరి వరకు ఆమె మాట్లాడలేక అలసిపోయింది" అని అన్నారు. ఆ తర్వాత రాహుల్ గాంధీ.. తన తల్లి మాటలకు మద్దతిస్తూ.. 'రాష్ట్రపతి ప్రసంగం బోరింగ్‌గా ఉంది. చెప్పిన విషయాన్నే పదే పదే చెప్పారు" అని అన్నారు. ఈ వ్యాఖ్యలకు వ్యతిరేకంగా కేసు నమోదైంది.ల

# ఆప్ కార్యకర్తలపై బీజేపీ దాడి చేస్తోంది: కేజ్రీవాల్



**ఢిల్లీ:తరంగాలు**
ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలపై బీజేపీ దాడి చేస్తోందని మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. ఈ మేరకు ఆదివారం ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. తాను పోటీ చేస్తున్న న్యూఢిల్లీ నియోజకవర్గంలో స్వతంత్ర పరిశీలకులను నియమించాలని డిమాండ్ చేశారు. అంతేగాక ఆప్ కార్యకర్తలకు ఈసీ భద్రత కల్పించాలని, వారిపై దాడి చేసిన బీజేపీ నాయకులను వెంటనే అరెస్ట్ చేయాలని కోరారు. భద్రతను నిర్వహించడంలో విఫలమైన పోలీసులను సస్పెండ్ చేయాలని అన్నారు. ఢిల్లీలో ఎక్కడైనా గూండాయిజం జరుగుతున్నట్లు చూస్తే దాన్ని వీడియో తీయాలని, అయితే ఈ సమయంలో మిమ్మల్ని మీరు సురక్షితంగా ఉంచుకోవాలని కేజ్రీవాల్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గూండాయిజానికి వ్యతిరేకంగా ఢిల్లీ మొత్తం ఏకం కావాలలని పిలుపునిచ్చారు.

# అండర్ 19 విజేత మహిళల జట్టుకు అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ




**హైదరాబాద్‌తరంగాలు**
భారత అమ్మాయిల జట్టు ఐసీసీ అండర్-19 మహిళల టీ20 వరల్డ్ కప్ గెలవడం తెలిసిందే. ఈ విజయం పట్ల యావత్ భారతదేశం సంతోషంతో పొంగిపోతోంది. 2023లో ఈ టోర్నీ తొలిసారిగా నిర్వహించగా, టైటిల్ గెలిచిన భారత -2025లోనూ టోర్నీలో విజేతగా నిలిచింది. మలేషియాలో జరిగిన ఈ ఐసీసీ ఈవెంట్ లో డిఫెండింగ్ చాంపియన్ హోదాలో బరిలో దిగిన టీమిండియా మహిళల జట్టు ఫైనల్లో దక్షిణాఫ్రికాను ఓడించి టైటిల్ నిలబెట్టుకుంది. ఈ విజయంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. మన నారీ శక్తి పట్ల అమితంగా గర్విస్తున్నానంటూ సోషల్ మీడియాలో పేర్కొన్నారు. "ఐసీసీ అండర్-19 మహిళల టీ20 వరల్డ్ కప్-2025లో విజేతలుగా నిలిచినందుకు భారత జట్టుకు అభినందనలు. అద్భుతమైన సమష్టి కృషి, మన పట్టుదల, దృఢ సంకల్పం ఫలితమే ఈ విజయం. ఔత్సాహిక క్రీడాకారులకు ఈ గెలుపు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది. టీమిండియా అమ్మాయిల జట్టు భవిష్యత్తులోనూ ఇలాంటి విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా

# కేంద్రం తీరుపై రాష్ట్రం సమాలోచన

**-బడ్జెట్ పద్దుల్లో మార్పులు చేర్పులు**
**- సంక్షోభంలో సంక్షేమం**



**హైదరాబాద్, తరంగాలు**
కేంద్రం తీరును రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి నేతృత్వంలో అనేకసార్లు ఢిల్లీ వెళ్లి, శాఖల వారీగా కేంద్రమంత్రుల్ని కలిసి, కావల్సిన నిధుల గురించి లేఖలు ఇచ్చినా, కేంద్ర బడ్జెట్‌లో ఎక్కడా వాటి ప్రస్తావనే లేకపోవడాన్ని రాష్ట్ర మంత్రివర్గం తీవ్రంగా ఆక్షేపిస్తున్నది. ఈ దశలో రాష్ట్ర బడ్జెట్ కేటాయింపులపై ఆ ప్రభావం పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాష్ట్రానికి ఎఫ్ఆర్‌బీఎమ్ పరిమితి నిర్ధారణ, వెసులుబాటు కోసం కేంద్ర ప్రభుత్వం సంస్కరణల పేరుతో విధిస్తున్న షరతులపై ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి దృష్టి పెట్టారు. వాటి అమలు సాధ్యాసాధ్యాలు, ప్రజాస్పందనను అంచనా వేసే ప్రయత్నాలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ అమలుపైనే ఎక్కువ ఆశలు పెట్టుకున్నట్టు తెలుస్తుంది. ఈ పాలసీ మాత్రమే కేంద్రం షరతులకు లోబడి ఉన్నందున, నిధులు అధికమొత్తంలోనే వస్తాయని భావిస్తున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో భాగంగా మహాలక్ష్మి స్కీం ద్వారా గృహిణుల ఖాతాల్లో నెలకు రూ. 2,500 నగదు జమ, కౌలురైతులకు సంవత్సరానికి రూ. 15వేలు, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ. 12వేలు వంటి హామీలు అమలు చేయాల్సి ఉంది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చే ఆదాయం కూడా ఈ ఏడాది తగ్గుతుందని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇందిరమ్మ ఇండ్లపై ఆ ప్రభావం పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాష్ట్రం పట్ల కేంద్రం తీరు స్పష్టమైపోవడంతో, తమ ఆదాయాన్ని తామే సృష్టించుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భావిస్తున్నారు. దీనికోసం అన్ని శాఖల్లో ప్రజలపై ఆర్థికభారాలు పడకుండా, ప్రత్యామ్నాయ ఆదాయ వనరులను అన్వేషించాలని శనివారం జరిగిన మంత్రుల సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి సూచించారని సమాచారం. ఈ నెలలో జరిగే రాష్ట్ర బడ్జెట్ సమావేశాల నాటికి శాఖల వారీగా సవరించిన అంచనాలను ఆర్థికమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు అందచేయాలని సూచించారు. అదే సమయంలో బ్యూరోక్రాట్ల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని చెప్పారు. కేంద్రం వైఖరిని కచ్చితంగా ప్రజల్లో చర్చకు పెట్టాలని సీఎం భావిస్తున్నారు. బీజేపీకి చెందిన 8 మంది ఎంపీలు, ఇద్దరు మంత్రులు ఉండికూడా రాష్ట్రానికి ఏం సాధించలేకపోయారనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలంటూ పార్టీ కేడర్‌కు దిశానిర్దేశం చేయాలని పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్‌కు దిశానిర్దేశం చేసినట్టు సమాచారం. దానిలో భాగంగానే ఆదివారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వం హైదరాబాద్‌లో మహాధర్నా నిర్వహించింది. దీన్ని క్షేత్రస్థాయికి తీసుకెళ్లి, బీజేపీ పక్షపాత ధోరణి, ఆపార్టీ మతోన్మాద ప్రమాదాన్ని అర్థమయ్యేలా చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

# ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం





**రాయపర్తి,2ఫిబ్రవరి, తరంగాలు**
ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరపాటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభించారు. రాయపర్తి మండలం మైలారం గ్రామం మెయిన్ రోడ్డు ఎస్సార్ పెట్రోల్ పంప్ ఎదురుగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి సహాయ సహకారాలతో గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారుల నైపుణ్యతను వెలికి తీసేందుకు వారిలో సమైక్యత భావాన్ని పెంపొదించడానికి ఏర్పాటు చేసిన




క్రికెట్ టోర్నమెంట్ ను రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ మండల నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, మరియు గ్రామ పెద్దలు ఉప్పుగల్ల శ్రీనివాస్, పరుపాటి రాజిరెడ్డి, ఉప్పుగల్లు శ్రీనివాస్, గ్రామ యూత్ నాయకులు క్రికెట్ గవర్నమెంట్ మేనేజ్మెంట్ ఉల్లెంగల శ్రీను, బొమ్మినేని గౌతమ్ రెడ్డి నిర్వహణ కమిటీ నాయకులు, వివిధ మండలాలకు సంబంధించిన యువకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఫారెన్ కి శ్రీతేజ్..బన్నీ వాసు సంచలన నిర్ణయం



**హైదరాబాద్ తరంగాలు**
ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన 'పుష్పా -2 సినిమా రిలీజ్ సందర్భంగా హైదరాబాద్ సంధ్యా థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో బాలుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. అయితే ప్రస్తుతం శ్రీతేజ్ నగరంలోని కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. క్రమ క్రమంగా కోలుకోవడంతో చిన్నారిని పలువురు పరామర్శిస్తున్నారు. ఇప్పటికే దిల్ రాజు తో పాటు అల్లు అరవింద్ పరామర్శించారు. తాజాగా నిర్మాత బన్నీ వాస్ కిమ్స్ కి వెళ్లారు. చిన్నారి శ్రీతేజ్ను పరామర్శించారు. శ్రీతేజ్ ఆరోగ్యం కుదుటపడటంతో సంతోషం వ్యక్తం చేశారు. శ్రీతేజ్ కి ఇంకా మెరుగైన వైద్యం అందించడానికి ఫారెన్ తీసుకెళ్లాలని నిర్ణయించినట్లు బన్నీ వాస్ తెలిపారు. డిసెంబర్ 04న రాత్రి పుష్ప 2 సినిమా ప్రీమియర్ షో సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళా మరణించిన విషయం తెలిసిందే. చిన్నారి శ్రీతేజ్ కి తీవ్ర గాయాలయ్యాయి. ప్రస్తుతం కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు శ్రీ తేజ్.

# గచ్చిబౌలి కాల్పుల కేసులో కీలక విషయాలు

**హైదరాబాద్ తరంగాలు**
గచ్చిబౌలి కాల్పుల కేసులో కీలక విషయాలు వెలుగుచూశాయి. నిందితుడు ప్రభాకర్ గదిలో పోలీసులు మూడో గన్ స్వాధీనం చేసుకున్నారు. ప్రభాకర్ వద్ద 460 బుల్లెట్లు లభించాయి. బిహార్ నుంచి వీటిని కొనుగోలు చేసినట్లు సమాచారం. ప్రభాకర్ తన సాఫ్ట్ వేర్ స్నేహితుడి గదిలో ఉంటున్నట్లు గుర్తించారు. గతంలో ఓ కేసులో జైలుకు వెళ్లిన అతను తోటి ఖైదీని చంపేందుకు ప్లాన్ చేసినట్లు పేర్కొన్నారు.





# క్యూట్ ఫొటోలతో కేకపెట్టించిన నేహా శెట్టి..

కుర్రాళ్లు రాధిక అని ముద్దుగా పిలుచుకునే నేహాశెట్టి. పూరీ డైరెక్షన్‌లో వచ్చిన మెహబూబా సినిమా ద్వారా నేహా.. టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. కానీ సినిమా ఫలితం ఆశించినట్టుగా రాలేదు. తొలి సినిమాలో అందంతో ఆకట్టుకుందిఈ బ్యూటీ మాత్రం కుర్రాళ్లకు కనెక్ట్ అయింది. దీంతో అందాల ఆరబోతకు తెరతీసింది. ఆ తర్వాత వచ్చిన నేహ సినిమా గల్లీ రౌడీ కూడా ఆడలేదు. నెక్ట్స్ మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ చిత్రంలో అతిథి పాత్రలో మెరిసింది.ఇలా అపజాయాల బాటలో ఉన్న నేహాకు%ో% డిజే టిల్లు దిమ్మతిరిగిపోయే సక్సెక్ ఇచ్చింది. 2022 లో రిలీజ్ అయిన ఈ సినిమా నేహా ఫేట్ మారిపోయింది. రాధిక పాత్రలో ఆమె జీవించింది అనే చెప్పాలి. ఈ మూవీ తర్వాత నేహాను చాలామంది రాధిక అనే పిలుస్తున్నారు.ఇదే ఊపులో.. యంగ్ హీరో కార్తికేయ సరసన బెదురులంక.. కిరణ్ అబ్బవరం సరసన రూల్స్ రంజన్ సినిమాలు చేసింది. కానీ ఆ సినిమాలు సక్సెస్ అవ్వలేదు. టిల్లు స్క్వేర్‌లో అతిథి పాత్ర వేసి. రాధికగా మళ్లీ రంజింపజేసిందిఆ తర్వాత విశ్వక్ సేన్ సరసన గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమా నటించగా.. అది సో సోగా ఆడింది. ప్రస్తుతం ఈ అమ్మడి చేతిలో సినిమాలు ఏం లేవు. ఇక సినిమాలన్నీ సంగతి పక్కనపెడితే.. సోషల్ మీడియాలో అమ్మడి ఫొటోల రచ్చ మాములుగా ఉండదు. నిత్యం హాట్ హాట్ ఫొటోస్‌తొ నేహా కొంటెకారును కవ్విస్తూ ఉంటుంది



# నాగచైతన్య తండేల్ మాస్ జాతర..

## ఫోకస్ అంతా అల్లు అర్జున్ స్పీచ్‌పైనే.. !

టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగచైతన్య కాంపౌండ్ నుంచి వస్తోన్న తాజా ప్రాజెక్ట్ తండేల్ . చందూమొండేటి డైరెక్షన్‌లో రొమాంటిక్ డ్రామా ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రంలో సాయిపల్లవి హీరోయిన్‌గా నటిస్తోంది. ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీం.తండేల్ మాస్ జాతర ఈవెంట్ నేడు హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో జరుగనుందని తెలిసిందే. ఈవెంట్‌కు అల్లు అర్జున్ ముఖ్య అతిథిగా రాబోతున్నాడు. కాగా గతేడాది డిసెంబర్ 4న రాత్రి ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్‌లో పుష్ప 2 ది రూల్ బెనిఫిట్ షో నేపథ్యంలో అల్లు అర్జున్ రాక సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ (9)కు గాయలయ్యాయని తెలిసిందే. ఈ ఘటనలో అరెస్టైన అల్లు అర్జున్ బెయిల్‌పై విడుదల కూడా అయ్యాడు. మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం కూడా ప్రకటించి అండగా ఉంటామని హామీ కూడా ఇచ్చింది బన్నీ టీం. కాగా తండేల్ మాస్ జాతర ఈ ఘటన తర్వాత జరుగుతున్న ఈవెంట్ కావడం.. అందులోనా అల్లు అర్జున్ చీఫ్ గెస్ట్‌గా వెళ్తుండటంతో బన్నీ స్పీచ్ ఎలా ఉండబోతుందని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా వస్తోన్న ఈ మూవీని గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు. ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తండేల్ నాగచైతన్య–చందూ మొండేటి కాంబోలో రాబోతున్న మూడో సినిమా ఇది.

# హ్యాట్రిక్ కాంబినేషన్.. ది ప్యారడైజ్ స్టన్నింగ్ వార్త షేర్ చేసిన నాని




టాలీవుడ్ న్యాచురల్ స్టార్ నాని అభిమానులను ఎంటర్‌టైన్ చేసేందుకు వరుస సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి దసరా ఫేం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో నటిస్తోన్న ది ప్యారడైజ్ 2 ప్రాజెక్టుగా వస్తోన్న ఈ మూవీకి సంబంధించి ఆసక్తికర విషయం షేర్ చేసింది నాని టీం.ఈ చిత్రానికి పాపురల్ మ్యూజిక్ కంపోజర్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించబోతున్నాడు. ఈ విషయాన్ని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. మా హ్యాట్రిక్ కాంబినేషన్.. అనిరుధ్‌కు స్వాగతం అంటూ ట్వీట్ చేశాడు నాని. ఇప్పటికే నాని–అనిరుధ్ కాంబోలో వచ్చిన జెర్సీ, గ్యాంగ్ లీడర్ సినిమాలు మంచి టాక్ తెచ్చుకున్నాయని తెలిసిందే. ఇక హ్యాట్రిక్ సినిమా ఎలా ఉండబోతుందోనని అప్పుడే చర్చించుకోవడం మొదలుపెట్టారు నెటిజన్లు, మూవీ లవర్స్. ఈ మూవీని ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌లో దసరా ఫేం సుధాకర్ చెరుకూరి తెరకెక్కిస్తున్నారు. హింస, రక్తపాతం, తుపాకులు. గ్లోరీ, ఒక మనిషి.. అంటూ ఇప్పటికే నాని– శ్రీకాంత్ ఓదెల టీం విడుదల చేసిన లుక్ నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ చిత్రంలో కలెక్షన్ కింగ్ మోహన్ బాబు మెయిన్ విలన్‌గా కనిపించబోతున్నాడని వార్తలు వస్తుండగా.. దీనిపై నాని టీం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. నాని మరోవైపు హిట్ ఫేం శైలేష్ కొలను డైరెక్షన్‌లో మూడో పార్ట్ హిట్ 3 కూడా చేస్తుండగా.. ఈ చిత్రం షూటింగ్ దశలో ఉంది.



# కియరాకు కలిసిరావడం లేదే పాపం..!

## తెలుగులో ఛాన్స్‌కు దక్కేనా.?

బాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా వెలుగొందుతోన్న కియారా అద్వానీ మహేశ్ బాబు భరత్ అనే నేను సినిమాతో టాలీవుడ్ కు పరిచయమైంది. మొదటి సినిమాతోనే పక్కింటమ్మాయిగా పేరు తెచ్చుకుంది. ఈ అమ్మడి అందానికి అందరూ ఫిదా అయ్యారు.ఆతర్వాత రామ్ చరణ్ బోయపాటి కాంబినేషన్ లో వచ్చిన వినయ విధేయ రామ సినిమాలో నటించింది. కానీ ఈ సినిమా దారుణంగా డిజాస్టర్ అయ్యింది. ఈ సినిమాలో కియారా అందాలు ఒలకబోసి ఫలితం లేకుండా పోయింది. దాంతో బాలీవుడ్ కు చెక్కేసింది.బాలీవుడ్ లో వరుసగా సినిమాలు చేస్తూ దూసుకుపోయింది. అక్కడ దాదాపు స్టార్ హీరోల సరసన నటించి బీస్టార్ గా ఎదిగింది. ఈ క్రమంలోనే మరోసారి తెలుగులో ఛాన్స్ అందుకుంది. రామ్ చరణ్ కు జోడీగా నటించింది.శంకర్ దర్శకత్వంలో గేమ్ ఛేంజర్ సినిమాలో నటించింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా కూడా నిరాశపరిచింది. ఈ సినిమాతో కియారా తిరిగి టాలీవుడ్ లో రాణిస్తుందని అంతా అనుకున్నారు. కానీ అలా జరగలేదు.ఇక ఇప్పుడు ఈ అమ్మడికి తెలుగు ఆఫర్స్ వస్తాయా.? వచ్చినా చేస్తుందా.? అన్న అనుమానాలు మొదలయ్యాయి. కొంతమంది కియారా బాలీవుడ్ లో సినిమాలు చేయడమే బెటర్ అని కూడా కామెంట్స్ చేస్తున్నారు. చూడాలి మరి ఏంజరుగుతుందో.



# బాబోయ్ అనిపిస్తున్న భాగ్య శ్రీ వయ్యారాలు..

## కుర్రాళ్లను కంట్రోల్ చేయడం కష్టమే

భాగ్యశ్రీ బోర్సే.. రీసెంట్ డేస్ లో పాపులర్ అయినా బ్యూటీస్ లో ఈ అమ్మడు ఒకరు. ఈ చిన్నదాని తెలుగు ప్రేక్షకులకు పెద్దగా పరిచయం అక్కర్లేదు. ఒక్క సినిమాతో తన అందంతో మెస్మరైజ్ చేసిందీ బ్యూటీ. ఓవర్ నైట్ స్టార్ హీరోయిన్ అయింది. తెలుగులో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా మారింది.మాస్ మహారాజ రవితేజ హీరోగా నటించిన మిస్టర్ బచ్చన్ సినిమాతో భాగ్యశ్రీ బోర్సే పేరు మారుమ్రోగింది. ఈ సినిమా రిజల్ట్ ఎలా ఉన్న ఈ అమ్మడికి మాత్రం బాగానే కలిసొచ్చింది. ఈ సినిమా నిరాశపరిచిన. భాగ్యశ్రీ బోర్సే క్రేజ్ మాత్రం పెరిగిపోయింది.సినిమా రిలీజ్ కంటే ముందే ఈ చిన్నదాని పోస్టర్స్ కు ప్రేక్షకులు ముఖ్యంగా కుర్రాళ్ళు ఫిదా అయ్యారు. ఇక ఇప్పుడు ఈ అమ్మడు వరుస ఆఫర్స్ అందుకుంది. రీసెంట్ గానే రామ్ పోతినేని సినిమాను కమిట్ అయ్యింది. ఈ సినిమా సైలెంట్ గా షూటింగ్ జరుపుకుంటుంది.ఇదిలా ఉంటే సోషల్ మీడియాలో మాత్రం ఈ ముద్దుగుమ్మా దుమారం రేపుతోంది. తన హాట్ హాట్ ఫొటోలతో హీటు పెంచేస్తుంది. అందాలు ఆరబోస్తూ అమ్మబాబోయ్ అనేలా చేస్తుంది. ఓ వైపు చీరకట్టుతో అందంగా మరో వైపు మోడ్రన్ డ్రస్సుల్లో వయ్యారంగా కవ్విస్తుంది.తాజగా భాగ్యశ్రీ బోర్సే షేర్ చేసిన ఫోటోలు కుర్రాళ్లకు మత్తెక్కిస్తున్నాయి. బ్లాక్ కలర్ డ్రస్ లో మైండ్ బ్లాక్ చేసింది. ఈ అమ్మడి ఫోటోలు నెట్టింట రచ్చ చేస్తున్నాయి. ఈ ఫోటోలకు కుర్రాళ్లకు రొమాంటిక్ కామెంట్స్ చేస్తున్నారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**